# సూర్య
www.suryaa.com
నేటి దినపత్రిక

## విలేకరులు కావలెను

ఖమ్మం జిల్లాలో..

సత్తుపల్లి ఆర్సీ, వేంసూర్, తల్లాడ, ఖమ్మం రూరల్, మధిర రూరల్, వైరా టౌన్

ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :
సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో,సెల్ : 91820 39525



# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి...






సోమవారం 30, సెప్టెంబర్ 2024 8 పేజీలు


# బోర్డ్ తిప్పేసిన ఐఏఎస్ సంస్థ

**కొత్తగూడెం కలెక్టరెట్ సూర్య (మేజర్‌న్యూస్):** పేదరికం ఆర్థిక అవసరాలు ఆసరాలను టార్గెట్‌గా చేసుకున్న ఐఏఎస్ సంస్థ ఉన్నఫలంగా బోర్డు తిప్పేసింది. వర్క్‌ఫ్రం హెూం పేరుతో సాగించిన దందాలో పేద, మధ్యతరగతికి చెందిన యువకులు, మహిళలు ఆ సంస్థను నమ్మి నట్టేటమునిగారు. ఐఏఎస్ సంస్థ (ఇండియన్ ఆడ్వటైజింగ్ సర్వీస్) పేరుతో ఆన్‌లైన్‌లో ఒక యాపును ఉపయోగించి ఈ దందాను సాగించింది. యూట్యూబ్‌లో వచ్చే వీడియోలను లైక్, సబ్ క్రైబ్ చేసి ఐఏఎస్‌కు సంబంధిన ఫోర్టల్‌లో ఆప్‌లోడ్ చేస్తే చాలని ఏజెంట్‌లు నమ్మబలికారు. ఇందుకు గాను రూ 18,600, రూ 5,500, రూ 2100 చెల్లించి ఈ సంస్థలో సంవత్సరం ప్రాతిపదికన చేరాలని తెలిపారు. రూ 18,600కట్టిన వారికి రోజుకు రూ 630, రూ 5500 కట్టిన వారికి రోజుకు రూ 320, రూ2400కట్టిన వారికి రూ 150 రోజువారిగా చెల్లింపులు చేస్తామని పేర్కొన్నారు.



- వర్క్‌ఫ్రం హెూం పేరుతో భారీ మోసం
- సుమారు రూ.200కోట్ల కుంభకోణం
- పేద, మధ్యతరగతి కుటుంబాలే టార్గెట్‌గా సాగిన దందా..
- ఉమ్మడి రాష్ట్రాల్లో లక్షల్లో బాధితులు

వివరాలు 2లో..








## ఆక్యుపెన్సి పేరుతో చంద్రుగొండ టు హైదరాబాద్

# ఆర్టీసీ బస్సు రద్దు

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-ఎన్నో ఏళ్లుగా చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాల ప్రజలు ఎదురుచూసిన హైదరాబాద్ ఆర్టీసీ సర్వీస్ ను గత బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, అప్పటి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ 2022 నవంబర్ 9న కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్ నుండి మియాపూర్ వరకు సర్వీస్ నెంబర్ 8929 సూపర్ డీలక్స్ బస్సును ప్రారంభించారు. ఈ బస్సు సర్వీసు కొత్తగూడెం బస్టాండ్ నుంచి మొదలై వయా చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, వియ్యంబంజర్, కల్లూరు, తల్లాడ, ఖమ్మం, మీదుగా హైదరాబాద్ మియాపూర్ వరకు ప్రారంభించారు. 2వ పేజీలో...

- ఎన్నో ఏళ్ల నాటి బస్సు కలను నీరుగార్చిన ఆర్టీసీ అధికారులు
- బస్సు రద్దుపై స్పందించని స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ నేతలు
- ప్రభుత్వం వైఫల్యం వల్లే బస్సు సర్వీసు రద్దు అయ్యింది బిఆర్ఎస్
- ఆదాయంపై ఉన్న దృష్టి ప్రయాణికులపై లేదు స్థల దాతలు
- ఆర్టీసీ అధికారుల తీరు పట్ల రెండు మండలాల ప్రజల ఆగ్రహం



## మహిళపై గుర్తు తెలియని వ్యక్తి దాడి

### మహిళకు తీవ్ర గాయం,దాడి చేసిన వ్యక్తి పరారు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** - మండల పరిధిలోని మాచినేని పేట పంచాయితీ పెద్ద తండాలో ఇంట్లో ఉన్న మహిళపై ఓ వ్యక్తి దాడి చేసి తీవ్రంగా గాయపరచాడు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 2వ పేజీలో...



## దమ్మపేట జోన్ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

2వ పేజీలో...



## ప్రజాసేవకుడు 'రామలక్ష్మలు' లేనిలోటు తీర్చలేనిది

2లో

సంస్మరణ సభలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

# బోర్డు తిప్పేసిన ఐఏఎస్ సంస్థ

మొదటి పేజీ తరువాయి

గత ఏడాది డిసెంబర్ నుంచి ప్రారంభమైన ఈ సంస్థలో ఉమ్మడి రాష్ట్రాల నుంచి లక్షల మంది ఏజెంట్లను నమ్మి చేరారు. తొలుత రోజువారి చెల్లింపులు చేసి నమ్మబలికారు. అనంతరం ప్రతి గురువారం చెల్లింపులు చేస్తామని తెలిపారు. గత నెల ఆగస్టు 15నుంచి చెల్లింపులు నిలిపివేయడంతో పాటు సర్వర్‌ను అప్‌డేట్ చేస్తున్నామని పేర్కొంటు వచ్చారు. రోజులు గడుస్తున్నా కొద్దీ చెల్లింపులు చేయకుండా మరోమారు నగదు చెల్లించాలని సంస్థ ప్రతినిధులు ఐఏఎస్ యాప్‌లో నోటిఫికేషన్ పెట్టడంతో ఖాతాదారులకు అనుమానం వచ్చింది.అప్పటి వరకు ఖాతాదారుల డబ్బులు సురక్షితం అని చెప్పిన ఏజెంట్ లు మెల్లి మెల్లిగా ఖాతాదారులకు సమాచారం అందించకుండా, ఫోన్ చేస్తే ఎత్తకుండా మొఖం చాటేస్తూ వచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం,ఖమ్మం జిల్లాలకు చెందిన వేలమంది ఖాతాదారులను మోసగించి ఏగనామం పెటింది. ఈ సంస్థకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం, విజయనగరం జిల్లా దాసన్నపేటలో కార్యాలయాలు ఉన్నట్లు నమ్మించారు. అయితే ఇంత పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలు జరుగుతుంటే ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు, సైబర్‌క్రైం అధికారులు, ఐటి అధికారులు పట్టించుకోక పోవడం మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది. ఖాతా దారుల నుంచి కోట్ల రూపాయలను వసూలు చేయడం వెనుక అసలు సూత్రధారులు ఎవ్వరో తేలాల్సి ఉంది. యాప్‌లో రిజిస్ట్రేషన్ పేరుతో సంవత్సరానికి సబ్ క్రైబ్ చేసుకోవాలంటూ సాగించిన ప్రచారం మున్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు రాక ఇంట్లో ఒక్కరి సంపాదనే సరిపోక అప్పు సప్పు చేసి పెట్టుబడి పెట్టిన ఖాతదారులు లబోదిబోమంటున్నారు. డబ్బు ఆశను చూసి ప్రభుత్వ , వ్యాపారాలు చేసుకుని లక్షలు సంపాదించిన వారే ఈ సంస్థలో ఏజెంట్లుగా చేరి ఒక్కొక్క కుటుంబం నుంచి ఏడు నుంచి పది మందిని చేర్పించుకోని ముందస్తుగా డబ్బులు విత్‌డ్రా చేసుకున్నారు. మరికొంతమంది అత్యాశ పరులు విదేశాలలోఉన్న వారి కుటుంబ సభ్యుల పేరుమీద నకిలీ సిమ్‌కార్డులు తీసుకొని దందా నడిపించారు. ఉమ్మడి జిల్లాలో వేలల్లో ఖాతదారులు ఉన్నప్పటికి వారికి న్యాయం చేసేందుకు ఏఒక్కరు ముందుకు రావడం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో అతిపెద్ద ఆర్థిక కుంభకోణంగా పరిగణించబడుతున్న ఎందుకో ఎవ్వరు నోరు మెదపడం లేదు. నగదు చెల్లింపులు అలస్యమైతే వాటిని ఫండ్స్‌లో పెటుబడి పెట్టి రెండింతలు చేసుకోవాలని ఏజెంట్లు ఖాతాదారులకు చెప్పుకుంటు వచ్చారు.కొన్నాళ్ళు వేచి చూసిన ఖాతాదారులు కొందరు అనుమానం వచ్చి తొలుత విశాఖపట్నంలోని కార్యాలయానికి వెళ్లి పరిసిలించగా సంస్థలకు సంబంధించి ఎవక్కరు లేకపోవడంతో అసలు బాగోతం బయటపడింది. ఇది తెలుసుకున్న మరికొంత మంది ఖాతాదారులు దాసన్నపేట కార్యాలయానికి వెళ్లగా అక్కడ కూడా సిబ్బంది ఎవ్వరు లేకపోవడంతో ఈ సంస్థ అసలు రూపం బట్టబయలు అయింది. ఇంగ్లాండ్‌కు చెందిన ఐఏఎస్ సంస్థ భారతదేశంలోని పేద, మధ్యతరగతి కుటుంబాల వారికి వర్క్‌ఫ్రం హోం పేరుతో ఆర్థిక ఉపాధిని కల్పిస్తుందని, ఇందుకు కేంద్రప్రభుత్వం అనుమతి ఉందని ఏజెంట్లు ఖాతాదారులను నమ్మించి చేర్పించారు. ప్రతి నెల 5వతేదీన మెంటెనెన్స్ పేరుతో జీతాలు చెల్లింపు చేస్తున్నట్లుగా ప్రచారం చేసుకున్నారు. ఇలా ఒక్కొక్కరు నుంచి సేకరించిన డబ్బులను ఏ ఖాతాకు బదిలీ చేశారో... జీతాల చెల్లింపు ఏవిధంగా జరిగాయో.. తేలాల్సి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఒక సిట్ బృందాన్ని ఏర్పాటు చేస్తే తప్పా అసలు దోషులు బయటకు వచ్చే అవకాశం లేదు. ఉమ్మడి రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఐఏఎస్ సంస్థ చాప కింద నీరులా తన వ్యాపారా సామ్రాజ్యాన్ని ఏజెంట్ల ద్వారా విస్తరించి సుమారు రూ 500కోట్లకు పైగా ఎగనామం పెట్టినట్లుగా తెలుస్తోంది. విశాఖపట్నంలో బాధితుల నుంచి తీవ్ర వత్తిడి రావడంతో ఆ సంస్థకు చెందిన మేనేజర్‌ను అరెస్టు చేసినట్లు తెలిసింది. అయితే ఇది ఎంతవరకు వాస్తవమో ఇంకా రుజువు కాలేదు.దేశవ్యాప్తంగా తమకు శాఖలు ఉన్నాయని, యూట్యూబ్ నుంచి కోట్ల రూపాయలు తమకు లైక్, సబ్ క్రైబ చేయడం ద్వారా వస్తాయని ఐఏఎస్ సంస్థ చెప్పుకుంటు వచ్చింది. కేంద్ర ప్రభుత్వ అనుమతితోనే తాము యూకే నుంచి భారత దేశంలో వ్యాపారాన్ని సాగించేందుకు వచ్చామని విస్తృత ప్రచారం నిర్వహించింది. ఇలా ప్రచారం సాగించిన సంస్థ ప్రతినిధులు, వేలాది మంది ఖాతాదారులను చేర్పించిన ఏజెంట్లు కనీసం చూద్దామన్నా కనిపించడం లేదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఐఏఎస్ బాధితులు అంటూ ఒక వాట్సప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసుకొని ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని ప్రగాల్భాలు పలికిన కొందరు ఆ గ్రూప్‌ను తీసివేయడంతో జిల్లా కేంద్రంలో కూడా ఈ సంస్థకు చెందిన ప్రతినిధులు ఈ విషయాన్ని ఆ సంస్థలోని పెద్దలకు లీక్ చేసినట్లు గుసగుసలు వినిపించాయి. ప్రభుత్వ ఉద్యోగాలు చేసుకునే కొంత మంది, కోట్లల్లో వ్యాపారం సాసిగించే వ్యక్తులు ఈ ఐఏఎస్ సంస్థలో స్లీపింగ్ పాట్నర్‌గా ఉంటూ ఈ భారీ మోసానికి తెర తీసినట్లు తెలుస్తోంది. ఇంత పెద్ద ఆర్థిక మోసానికి పాల్పడిన ఐఏఎస్ సంస్థ ప్రతినిధులు, ఏజెంట్లపై ఉమ్మడి రాష్ట్రాల డిజిపిలు దృష్టి సారించాల్సి ఉంది. నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా ఖాతాదారులకు భరోసా కల్పించాలని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# మహిళపై గుర్తు తెలియని వ్యక్తి దాడి

మొదటి పేజీ తరువాయి

భానోత్ నందిని అనే మహిళ పెద్ద తండా ఇంట్లో చంటి బిడ్డతో ఉండగా ఆమె పై గుర్తు తెలియని వ్యక్తి నీ భర్త వీరభద్రం(నందిని భర్త) ఇంట్లో ఉన్నాడా అంటూ ప్రశ్నిస్తూ ఇనుప రాడ్ తో బలంగా దాడి చేసాడని, నందిని తలకు తీవ్ర గాయమై రక్తస్రావం అవుతుండగా బయటకు వచ్చి అరుస్తూ కేకలు వెయ్యటంతో ఇంటి చుట్టుపక్కల స్థానికులు చేరుకునే లోపే దాడి చేసిన దుండగుడు బైక్ పై హెల్మెట్ పెట్టుకొని కొత్తగూడెం వైపు గా వెళ్లినట్లు తెలిపారు. తీవ్ర గాయపడిన నందిని ని హుటాహుటిన గ్రామస్తులు కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ఆమె ఆరోగ్య పరిస్థితి పై పూర్తి సమాచారం తెలియాల్సివుంది.

# దమ్మపేట జోన్ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్ ) –** దమ్మపేటలోని పార్కలగండి ఆశ్రమ పాఠశాలలో ఐటీడీఏ పరిధిలోని విద్యార్థులకు నిర్వహిస్తున్న దమ్మపేట జోన్ క్రీడలను స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఆదివారం ప్రారంభించారు. అనంతరం జాతీయ పతాకం ఆవిష్కరించి జాతీయగీతం ఆలపించారు.అలాగే క్రీడాకారులని పరిచయ కార్యక్రమం అనంతరం అయన ప్రసంగిస్తూ విద్యార్థులు చదువులతో పాటుగా క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయ అంతర్జాతీయ స్థాయి కి ఎదగాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ భద్రాచలం మణమ్మ, హెచ్ఎం రవి , హెచ్ఎం చంద్రకళ , స్పోర్ట్స్ ఆఫీసర్ బి గోపాల్ రావు,సాగర్ మాజీ సర్పంచ్ , శ్రీ నగేష్ పిడి, ఎస్ రామారావు , పీడీ, అన్నం వెంకటేశ్వర్లు, పిడి, రాందాస్, మాస్ అసిస్టెంట్, మధు, సోషల్ అసిస్టెంట్, ఎం వెంకటేశ్వర్లు, టి పి 2, వ్యాయామ ఉపాధ్యాయులు,పాఠశాల ఉపాధ్యాయులు మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్యూపెన్సి పేరుతో చండ్రుగొండ టు హైదరాబాద్ ఆర్టీసీ బస్సు రద్దు

మొదటి పేజీ తరువాయి

సుమారు రెండు సంవత్సరాలుగా రెండు మండలాల ప్రజలు రాజధానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణాలు చేశారు. ముఖ్యంగా అనారోగ్య సమస్యలతో ట్రీట్మెంట్ కోసం హైదరాబాద్ వెళుతున్న రోగులు, వ్యాపారస్తులు, అలాగే పై చదువులకోసం వెళ్తున్న విద్యార్థులు, ఈ సర్వీస్ ద్వారా లబ్ది పొందుతున్నారు. ప్రతిరోజు ఖాళీ లేకుండా వెళు తున్న ఈ బస్సును, నష్టాల పేరుతో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కొత్తగూడెం డిపో మేనేజర్ ఆక్యుపెన్సి పేరుతో రద్దు చేశారని.ఇది ముమ్మాటికి కక్షపూరితమేనని ఇరు మండలాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ సర్వీస్ కు ఎప్పుడు కూడా టికెట్లు కూడా దొరకనంతగా రద్దీ ఉండే ఈ బస్సుకు, ఈ రెండు సంవత్సరాల ఎప్పుడు కూడా నష్టం వాటిల్లలేదు. అలాంటి సర్వీసును కావాలని చెప్పి ఆర్టీసీ డిపో మేనేజర్ రద్దు చేయడం పట్ల ప్రయాణికులు, రెండు మండలాల ప్రజలు, పలు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్టీసీ బస్సును ఈ ప్రభుత్వంలో ఉన్న కొంతమంది నాయకులు ఈ బస్సును రద్దు చేపించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దానికి తగ్గట్లుగానే డిపో మేనేజర్ కూడా ఈ సర్వీస్ ను రద్దు చేసినట్లు బహిరంగంగానే ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

### ఆదాయం పై ఉన్న దృష్టి ప్రయాణికులపై లేకపోవడం దురదృష్టకరం- స్థల దాతలు

చండ్రుగొండ ఆర్టీసీ బస్టాండ్ కోసం కోట్ల రూపాయల విలువచేసే స్థలాన్ని స్థలదాతలు దానం చేశారు. ఆ స్థలంలో ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల బాగోగులు మరిచి ఆదాయంపై దృష్టి పెట్టారు అందులో భాగంగానే బస్టాండ్ ఆవరణలో పెట్రోల్ బంకు, బడ్డీ కోట్ల కోసం,



అద్దెకివ్వడం పట్ల ప్రయాణికులు, స్థల దాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల బాగోగులు పట్టించుకోని అధికారులు ఆర్టీసీ బస్టాండ్ స్థలం ఎలా కిరాయికి ఇస్తారు అంటూ స్థల దాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బహిరంగ మార్కెట్లో కోట్ల రూపాయల విలువ చేసే స్థలాన్ని ఆర్టీసీకి ఇస్తే కనీసం ఒక్క బస్సు సర్వీసును కూడా నడపలేని పరిస్థితిలో ఆర్టీసీ అధికారులు ఉన్నారా..? అలాంటప్పుడు కోట్ల రూపాయలు విలువ చేసే స్థలం మీకెందుకు ఇవ్వాలంటూ స్థల దాతలు ప్రశ్నిస్తున్నారు.. ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుల వల్లే ఆర్టీసీ సర్వీస్ రద్దయిందని బిఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. మూడు మండలాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన హైదరాబాద్ సర్వీస్ ను బిఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. అలాంటి సర్వీసును అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే వారి నాయకుల నిర్లక్ష్యం వల్లే సర్వీసు రద్దయిందని బిఆర్ఎస్ నేతలు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే హైదరాబాద్ బస్సు రద్దయింది

### బిఆర్ఎస్ యువజన నాయకులు హరీష్

ఎన్నో ఏళ్లుగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఆనాటి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గత శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో అప్పటి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను, చండ్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాల ప్రజలు కలిసి బస్సు ఏర్పాటు చేయాలని వేడుకోవడం జరిగింది. ఇరు మండలాల ప్రయాణికుల అవసరాలను గుర్తించిన మంత్రి కొత్తగూడెం నుంచి వయా చండ్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, వియ్యం బంజర మీదుగా హైదరాబాద్ కు సూపర్ డీలక్స్ బస్సును మంజూరు చేశారు. రెండు సంవత్సరాలుగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ బస్సు నడిచింది. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆ సర్వీసును పూర్తిగా రద్దు చేసింది. సర్వీస్ రద్దు పై ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు స్పందించకపోవడం సిగ్గుచేటు. ఈ బస్సు రద్దుకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం

### ఆక్యుపెన్సి తక్కువగా ఉండటంతో సర్వీస్ రద్దు చేశాం

### -కొత్తగూడెం డిఎం దేవేందర్ గౌడ్



కొత్తగూడెం నుంచి చండ్రుగొండ, అన్నపరెడ్డిపల్లి, వివిం బంజర్, మీదుగా వెళుతున్న బస్సుకు ఆక్యుపెన్సి చాలా తక్కువగా ఉండటంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్వీసును రద్దు చేశాం. మరలా ఓసారి రూట్ మ్యాప్‌ను పరిశీలించి ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి సర్వీస్ పునరుద్ధరణ కోసం ప్రయత్నిస్తాం.

# ప్రజాసేవకుడు 'రామలక్ష్మణులు' లేనిలోటు తీర్చలేనిది




సంస్మరణ సభలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) –** ప్రజాసేవకు అంకితమై వారి కస్టాలు, ఇబ్బందులు తీర్చేందుకు నిరంతరం శ్రమించే వ్యక్తి రామలక్ష్మణులని, అలాంటి ప్రజానాయకున్ని కొత్తగూడెం పట్టణం కోల్పోవడం బాధాకరమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణ ప్రముఖులు, ప్రజానాయకుడు రామలక్ష్మణులు సంస్మరణ సభ కొత్తగూడెం క్లబ్బులో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన రామలక్ష్మణులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంస్మరణ సభలో ఆయన మాట్లాడుతూ ప్రజాహితం కోరుకొని అందుకోసం అనునిత్యం శ్రమించేవారు అరుదుగా ఉంటారని అలాంటి వ్యక్తుల్లో రామణలక్ష్మణులు ఒకరని, కుటుంబ భాద్యతకంటే సమాజ శ్రేయస్సుకే ప్రాధాన్యత ఇచ్చే వ్యక్తి అని, అయన లేనిలోటు తీర్చలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సలిగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు పట్టని ప్రభుత్వ ఆసుపత్రి

మందుల కొరత -రోగుల ఇబ్బంది

బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటం మూలంగా డ్రైనేజ్ నుండి వచ్చే మురికినీరు ఆసుపత్రి ప్రాంగణంలో ప్రవహించడం వల్ల విపరీతమైన దుర్వాసన వస్తున్న అధికారులకు పట్టింపే లేదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,అడ్వకేట్ యెర్రా కామేష్ ఆరోపించారు. ఆదివారం పార్టీ శ్రేణులతో కలసి ఆసుపత్రి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు సుమారు 600 మందికి పైగా ఔట్ పేషంట్స్ వచ్చే ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన డాక్టర్లు లేక ఉన్న డాక్టర్లు కూడా సమయానికి రాక రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆసుపత్రిలో మందులు లేక, నొప్పులకు వాడే డైక్లోఫీనాక్ లాంటి ఇంజెక్షన్లు కూడా లేక రోగులకు కట్టడానికి బ్యాండేజ్ లు లేకపోవడం చాలా దారుణమన్నారు.ప్రభుత్వాసుపత్రిలో సమస్యల గురించి ఎన్నిసార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పరిస్థితుల్లో ఎలాంటి మార్పు లేదని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉన్న సమస్యలపై కనీసం దృష్టిసారించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోగాలు నయం చేసుకునేందుకు వచ్చే ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రాంగణం...లేని రోగాలను తీసుకొచ్చేలా ఉందని ఆరోపించారు. ప్రజారోగ్యం పట్టని పాలకుల వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు.ఔట్ పేషంట్స్ స్లిప్ లు ఉదయం 9గంటలకు మొదలు పెడితే కొంత మంది వైద్యులు 10 గంటల తర్వాత ఆసుపత్రికి వస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడం కోసం తక్షణమే ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇన్ పేషెంట్లు,ఔట్ పేషెంట్లకు సరైన వైద్య చికిత్సలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లా అధికారులు డాక్టర్ల కొరత అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి డాక్టర్ల నియామకం చేపట్టాలని, మందుల కొరతను నివారించాలని లేని పక్షంలో ప్రజలతో మమేకమై ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందే దీక్షకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బహుజన కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, వినయ్, అబ్దుల్, హరికృష్ణ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రుణం తీసుకొన్న ప్రతి రైతుకు రుణ మాఫి పథకం అమలు చేయాలి

సంఘ అధ్యక్షులు మండె వీరహనుమంతరావు

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని ది ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో కొత్తగూడెం కార్యలయంలో సంఘ అధ్యక్షులు మండె వీరహనుమంతరావు అధ్యక్షత మహజన సమావేశం ఆదివారం ఏర్పాటు చేయటం జరిగినది. ఈ సమావేశంలో సొసైటి చైర్మన్ మండె మాట్లడతూ సొసైటి లోని అప్పు తీసుకొన్న 1113 మంది రైతులకు మూడు విడతల క్రింద రూ 4కోటి 5 లక్షల 38వేల 117 లు రుణ మాఫీ నిధులను రైతుల ఖాతకు జమచేయటం జరిగినదని తెలిపారు. రుణ మాఫీ నిధులను తిరిగి రైతులకు ఇవ్వటం జరుగుతుందని తెలియజేసారు, ప్రస్తుత సంవత్సరము రూ 1కోటి 70 లక్షల విలువగల ఎరువులను రైతులకు సరఫరా చేయటం జరిగినదని తెలిపారు. అలాగే సంఘం ద్వార రూ 25 లక్షల విలువగల విత్తనాలను సబ్సిడి పై రైతులకు సరఫరా చేయటం జరిగినదని, ప్రస్తుతము సంఘం రూ 18 లక్షల లాభాలతో నడుస్తూందని రైతులకు తెలియజేసారు.



అలాగే రుణ మాఫి పథకం క్రింద కొత్తగూడెం సంఘం లోని రుణం తీసుకొన్న ప్రతి రైతుకు రుణ మాఫి పథకం అమలు చేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటి ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్నాధరావు, సొసైటి డైరెక్టర్లు బండి అమృత రావు, గుగులోతు చందర్, కర్నాటకపు రాంచందర్ రావు, తీట్ల విజయకూమారి, పోటు వెంకటేశ్వర రావు, చంద్రగిరి శ్రీనివాస్ రావు, కంటేం సత్యనారాయణ, ఏఎంసి మాజీ చైర్మన్ భూక్య రాంబాబు, చుంచుపల్లి ఉపాధ్యక్షుడు ధర్మరాజుల శ్రీహరి, సంఘ సెక్రటరి పండ్ల సారయ్య, రైతులు వారణాసి సురేష్, తీట్ల వరయ్య, కంటెం శేఖర్, లక్ష్మి, హస్లి, రైతులు పాల్గోన్నారు.

# సిపిఐలో చేరిన మాజీ సర్పంచి సరిత, పలువురు నాయకులు



భాద్యతాయుతంగా ప్రజలకు సేవలందించాలి

కూనంనేని సహకారంతో రామాంజనేయ కాలనీ జిపిని అభివృద్ధి చేసుకుందాం

సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని రామాంజనేయ కాలనీ గ్రామపంచాయతి తాజా మాజీ సర్పంచ్ సరిత, నాయకులు జ్ఞానమూర్తి, నల్ల రాము తదితరులు సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. చుంచుపల్లి మండల పరిధిలో సిపిఐ కార్యాలయం 'రజబ్ అలీ భవన్'లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వీరికి ఎర్ర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ప్రాధమిక సభ్యత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ పార్టీలో చేరుతున్న ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకత్వ లక్షణాలు ఉన్న వ్యక్తులు బాధ్యతాయుతంగా పని చేయాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని, తద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో నియోజకవర్గం అభివృద్ధివైపు పయనిస్తుందని, అందుకు పార్టీ శ్రేణులు తమవంతు కృషిని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, నాయకులు మాచర్ల శ్రీనివాస్, నూనావత్ గోవిందు, రాంజీ, యాంప్ర మహేష్, నగేష్, మేడి అజయ్, బషీర్, ఎర్ర యాకుబ్, ఎండి యాకూబ్, జానకిరామ్, జాఫర్, భాగం మహేశ్వరావు, మాధవరావు, భాగం కృష్ణ, రామారావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# గౌతమ్ పూర్ కమ్యూనిటీ హాల్లోని ఏసీలను వెంటనే ప్రారంభించాలి

టిబిజికేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ

గౌతమ్ పూర్ కమ్యూనిటీ హాల్ ను సందర్శించిన టీబీజీకేఎస్ నాయకులు.



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియాలోని గౌతమ్ పూర్ కమ్యూనిటీ హాల్లోని ఏసీలను వెంటనే ప్రారంభించాలని టిబిజికేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ కోరారు. ఆదివారం గౌతమ్ పూర్ కమ్యూనిటీ హాల్ ను టీబీజీకేఎస్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా కాపు కృష్ణ మాట్లాడారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సింగరేణిలో రికాగ్నాజ్డ్ యూనియన్ గా ఉన్నప్పుడు కార్మికులు చిన్న ఫంక్షన్ చేసుకోవాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారని ఏసీ హాళ్ళలో ఫంక్షన్ కొత్తగూడెం వరకు వెళ్లవలసి వచ్చేదని జిఎం తో మాట్లాడి గౌతమ్ పూర్ కమ్యూనిటీ హాల్ కు ఏసీలు శాంక్షన్ చేపియడం జరిగిందన్నారు. కానీ పనులు పూర్తి అయిన ఏసి లను వాడుకోవలోనికి తీసుకురాలేదని, కావున వెంటనే జీఎం స్పందించి గౌతమ్ పూర్ కమ్యూనిటీ హాల్ లోని ఏ సి లను వాడకంలోనికి తీసుకురావాలని కోరారు. గత సంవత్సరానికి డిసెంబర్లో ఎన్నికైన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల వారు గుర్తింపు పత్రాలు తీసుకోవడానికి తొమ్మిది నెలలు గడిచిందన్నారు. ఇప్పటివరకు కార్మిక సమస్యలను పట్టించుకోవడం మానేశారని, ఇచ్చిన హామీలన్నీ మారిచారన్నారు. సంఘాలు లాభాలలో 33% షేర్ అమౌంట్ ఇప్పిస్తామని చెప్పి 16.9% ఇప్పిస్తున్నాయన్నారు.ఈ సందర్భనంలో టిబిజికేఎస్ నాయకులు కాగితపు విజయకుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని మొండికుంట, మల్లెలమడుగు గ్రామాల్లో పలు కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు హాజరైయ్యారు. మొండికుంట గ్రామంలో మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులసాని రామ్ రెడ్డి కుమారుడు మహేష్ రెడ్డి ప్రణీత దంపతులకు కుమారుడు చిరంజీవి విక్రాంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మల్లెలమడుగులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన టీజేఎస్ మండల సహాయ కార్యదర్శి పిప్పళ్ళ శ్రీనివాస్ దశదిన కర్మలకు హాజరై నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నెల్లిపాక సహకార సంఘం అధ్యక్షుడు తూక్కని మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కందిమల్ల రామ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కమటం నరేష్, పర్వత నరేష్, తోట వేణు, రణ బోతుల రామ్ రెడ్డి తూము పెద్ద రాఘవులు, సోమకూరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణికి జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలి

**కలెక్టర్ జితేష్ వి . పాటిల్**




**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు.

## పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలం మంజూరు చేయాలి

**జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్**

**కోయగూడెం లో సిపిఎంగ్రామ మహాసభ**




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కోయగూడెం లో సిపిఎం గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభలో అయన మాట్లాడారు. నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు ఎలా సరిపోతాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇంటి స్థలం లేక, ఇండ్లు లేక పేదలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ప్రతి నియోజకవర్గం లో అర్హులైన పేదలందరికీ ఒకేసారి ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. మండల కేంద్రంలో ఇంటి స్థలం లేని పేదలకు ప్రభుత్వం ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు కుంజ రామస్వామి జెండా ఆవిష్కరించారు.ఈ మహాసభలో సిపిఎం నూతన కార్యదర్శి గా పూనెం స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, మండల కమిటీ సభ్యులు కదుదుల వీరన్న, మాజీ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు కుంజ రామస్వామి,పూనెం చంద్రశేఖర్,చీమల నర్సింహారావు, పాపయ్య,గంగారపు వెంకన్న, నాగేశ్వరరావు, పూనెం రమేష్, వెంకటేష్,బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలకు ఆదర్శం గుడివాడ రామలక్ష్మణులు

**టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** నిస్వార్థ కార్మిక, రాజకీయ నాయకులు గుడివాడ రామ లక్ష్మణులు ను ఆదర్శంగా తీసుకోని ఎా జ డ ఁ య ఁ ా ల్లో నడుచుకోవాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. ఆదివారం కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడివాడ రామ లక్ష్మణులు సంస్మరణ సభలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తో కలిసి పాల్గొన్న ఆయన మాట్లాడుతు సింగరేణి కార్మికుడిగా, కార్మిక సంఘ నాయకుడిగా, రాజకీయ నాయకుడిగా, తన స్వప్రయోజనాల కోసం కాక పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసి ఎమ్మెల్యేగా అవకాశం వచ్చినా కులం మూలంగా ఎంఎల్ఏ గా పోటీచేసే అవకాశం కోల్పోయినప్పటికీ పార్టీ కోసం పని చేసిన వ్యక్తని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెబి శౌరి, ఏనుగుల అర్జున్ రావ్, డీసీసీ మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, మాజీ జెడ్పిటిసి గిద్ద పరంజ్యోతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంద హనుమంత్, మద్దెల శివకుమార్, దయానంద్, శాంతారాం, ఆంతోటి పాల్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు, జయ్ ప్రకాష్, బొబ్బిల వెంకట్, గుగులోత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి..

**ఒకరు అరెస్టు- నలుగురు పరార్..**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** పేకట స్థావరంపై పోలీసులు దాడి చేసిన సంఘటన ఆదివారం మండలంలో జరిగింది. సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో పేకాట ఆడుతున్నారని విశ్వాసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేయగా బత్తుల శ్రీనును అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. నాగరాజు, సోములు రాజు, ప్రసాద్ పారిపోయారు, 2000 రూపాయలు నగదు, సెల్ఫోన్, 52 పేక ముక్కలు స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో కానిస్టేబుళ్లు జాన్ పాషా, భాస్కర్, ఉన్నారు.

## ఇల్లందులోని బుగ్గ వాగు వెంబడి కరకట్ట నిర్మించాలి – అబ్దుల్ నబి




**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** ప్రతి ఏడాది అధిక వర్షాల కారణంగా బుగ్గ వాగు పొంగి ఇండ్ల లోకి నీరు చేరుతుందని శాశ్వత పరిష్కారం కోసం పట్టణంలోని బుగ్గ వాగు వెంబడి కరకట్ట నిర్మించాలని సిపిఎం ఇల్లందు మండల పార్టీ కార్యదర్శి అబ్దుల్ ల్ నబి డిమాండ్ చేశారు. సిపిఎం స్టేషన్ బస్తీ శాఖ మహా సభలను పురస్కరించుకుని మసీదు సెంటర్లో ఆదివారం రామ్ చరణ్ పాసి స్తూపం వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అబ్దుల్ నబి మాట్లాడుతూ ఇల్లెందు పట్టణం మొత్తం 76 జీవ ప్రకారం రెగ్యులరైజ్ కాగా స్టేషన్ బస్తీలోని ఇండ్లకు రెగ్యులరైజ్ కాలేదని పాలకవర్గం రాష్ట్ర ప్రభుత్వం ఒకటే కాబట్టి బాధ్యతగా పాలకవర్గం స్టేషన్ బస్తి లోని మొత్తం ఇళ్లను రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మునిసిపల్ పాలకవర్గం స్టేషన్ బస్తీ వాసులపై చిత్తశుద్ధి చూపి ఇళ్లకు రెగ్యులరైజ్ చేసి వారి కల నెరవేర్చాలని కోరారు. లోతట్టు ప్రాంతమైన స్టేషన్ బస్తీలో కరకట్ట నిర్మించి బుగ్గ వాగు వర్షపు నీరు పొంగి ఇండ్లలోకి రాకుండా చేయాలనిఆయన కోరారు. ఈ మహాసభలో సమస్యల పరిష్కారం కోసం తీర్మానించారు. ఈ మహాసభలో వాసం మాధవిని నూతన శాఖ కార్యదర్శిగా ఎన్నిక చేశారు. ఈ మహాసభలో ఇన్చార్జి ఆలేటి కిరణ్ కుమార్, మన్యం మోహన్ రావు, తాల్లూరి కృష్ణ, వాసం రాము, పూల్ కుమారి, బాలరాజు పిల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీనివాస్ దశదిన కర్మలకు హాజరై నివాళులర్పించిన టీజేఎస్ జిల్లా అధ్యక్షులు



**అశ్వాపురం, సూర్య మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని మల్లెలమడుగులో తెలంగాణ జన సమితి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిప్పల శ్రీనివాస్ యాదవ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం దశ దిన కర్మలకు టీజేఎస్ జిల్లా అధ్యక్షులు బురకడ దేవానాదం హాజరై సంతాప సభలో పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ విద్యార్థి దశ నుండి ప్రగతిశీల ఉద్యమంలో పాల్గొన్నారని, రెండు దశాబ్దాల పాటు కమ్యూనిస్టు ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసి దోపిడీ లేని సమాజ సమాజం కోసం కట్టుబడి పనిచేసిన నిబద్ధతగల వ్యక్తని కొనియాడారు. పేదల పక్షపాతిగా వారి సమస్యలను తన సమస్యలుగా భావించే వారని, పేదలకు ప్రజా వైద్యుడిగా నిత్యం అందుబాటులో ఉండి ప్రజాసేవ కోసం పరితపించే వ్యక్తిత్వం ఉన్న గొప్ప మనిషిగా పేరు తెచ్చుకున్నాడన్నారు. తెలంగాణ జన సమితి పార్టీ మండల కార్యదర్శిగా పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసారని, శ్రీనివాస్ లేని లోటు పార్టీకి అశ్వాపురం మండల పీడిత తీరని లోటన్నారు. అయన కుటుంబానికి పార్టీ అండదండలు సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పగడాల కరుణాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు సురకంటి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ సిపిఎం సిపిఐ టిఆర్ఎస్ ఆంజనేయులు. తూము పెద్దరాఘవులు స్వర్గం బాల నరసయ్య తుక్కాని మధుసూదన్ రెడ్డి. కమటం నరేష్. కోడి అమరేందర్. నెహ్రు నరేష్. చెన్నయ్య. రాములు. సుధాకర్ రెడ్డి సామకూర వెంకన్న. దారపు శీను. యాకయ్య. శ్రీనివాస్ రెడ్డి. మద్రి మధు.మురళి తదితరులు గ్రామస్తులు పాల్గొని నివాళులు అర్పించారు.

## సిపిఎం చంద్రుగొండ గ్రామ శాఖ కార్యదర్శిగా రాయిరాజా ఏకగ్రీవం




**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** సిపిఎం పార్టీ చంద్రుగొండ గ్రామ శాఖ అధ్యక్షుడిగా రాయి రాజాను సిపిఎం పార్టీ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సిపిఎం గ్రామ శాఖ నాలుగో మహాసభలు వంకాలపాటి శ్రీనివాసరావు నగర్, దాసరి సీతారాములు ప్రాంగణంలో ఎస్.కె నాగోల్ మీర అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు పాల్గొని మహాసభల్లో జాతీయ, అంతర్జాతీయ, స్థానిక రాజకీయ రిపోర్టును ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కమ్యూనిస్టుల వైపు ఆలోచిస్తున్నారనడానికి ఉదాహరణ శ్రీలంకలో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం శుభ పరిణామం అన్నారు. సీతారాం ఏచూరి మరణం భారత కమ్యూనిస్టు ఉద్యమాలకు పేద ప్రజలకు తీరని నష్టమన్నారు. ఈ మహాసభల్లో ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని. ప్రధాన సెంటర్లో మూత్రశాలలు, లైబ్రరీ, ఏర్పాటు చేయాలని తీర్మానాలు చేశారు. అనంతరం చంద్రుగొండ నూతన కార్యదర్శిగా రాయి రాజా ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బలూరి రామిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పెద్దిని వేణు, మండల కమిటీ సభ్యులు విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, రామడుగు వెంకటాచారి, గుగులోతు శోభన్ బాబు, శాఖ సభ్యులు పి వీరభద్రరావు, మిరియాల మోహన్ రావు, నాగేశ్వరరావు, అబ్దుల్ రహిమాన్, అప్పాడి నాగేశ్వరరావు,పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షుని కలిసిన మండల అధ్యక్షులు



**అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)–** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నియమకమైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ఆదివారం హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ ను పిసిసి అధ్యక్షుడిగా నియమించినందుకు ముఖ్యమంత్రి ఎనమోలు రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఖర్గేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో మహేష్ కుమార్ సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడు తుందన్నారు. ఆయన వెంట హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు, సభ్యులు మారగాని రవి ఉన్నారు.

# వైరా మున్సిపాలిటీ పరిధిలోపేద, మధ్యతరగతి ప్రజలకుమోడల్ కాలనీ నిర్మాణం చేయాలి

## -సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు

వైరా.సూర్యమేజర్ న్యూస్::
వైరా మున్సిపాలిటీ పరిధిలో పేద మధ్యతరగతి ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం మోడల్ కాలనీ నిర్మాణం చేయాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.ఆదివారం వైరా బ్రహ్మణపల్లి సిపిఎం మహాసభలో రాంబాబు మాట్లాడుతూ వైరా లో గత పది సంవత్సరాలుగా పేదలకు మధ్యతరగతి వర్గాల ప్రజలకు ప్రభుత్వం గృహ నిర్మాణ పథకం మంజూరు లేదని పెరిగిన భూముల ధరలో పేద మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఇండ్ల స్థలాలు కొనుగోలు చేసే ఆర్థిక పరిస్థితి లేదని అందుకే రాష్ట్ర ప్రభుత్వం వైరా మున్సిపాలిటీ పరిధిలో మోడల్ కాలనీ నిర్మాణం చేసి ఒకే ఇంట్లో ఒకటి కంటే ఎక్కువ కుటుంబాలు నివాసం ఉంటున్న వారికి, అద్దె గృహాల్లో నివాసం ఉంటున్న వారికి కేటాయించాలని అద్దెలు చెల్లించలేక అనేక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు, వైరా రింగ్ రోడ్డు నుంచి తల్లాడ వైపు జాతీయ రహదారి రెండు వైపుల డ్రైనేజీ నిర్మాణం చేయాలి అని డిమాండ్ చేశారు, మహా సభలు సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు వేల్పుల రాములు జెండా ఆవిష్కరణ చేశారు, మహాసభలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో, సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ పట్టణ




కమిటీ సభ్యులు కొంగర సుధాకర్ పైడిపల్లి సాంబశివరావు,చిట్టోజ్ నాగేశ్వరరావు, ఏలూరి ప్రభాకరరావు, కొంగర నాగేశ్వరరావు చావా కళావతి గుత్తా వాసు తదితరులు పాల్గొన్నారు, సిపిఎం శాఖ కార్యదర్శి గా పైడిపల్లి సాంబశివరావు ఎన్నికయ్యారు.

## సీనియర్ నాయకులు దారావత్ హతిరంకి ఘనంగా నివాళులర్పించిన..

### -మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు
### -కొత్తూరు తండాలో హాథిరాం చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన మండల బీఆర్ఎస్ నాయకులు



సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 29) మండల పరిధిలోని కొత్తూరు తండా గ్రామంనికి చెందిన దారావత్ హాతీరం ఇటీవల కరెంట్ షాక్ తో మృతి చెందిన విషయం తెలిసిందే.ఆదివారం వారి దిశదిన కర్మలో సింగరేణి మండలం మాజీ జిపీటీసీ వాంకోడోత్ జగన్ నాయక్, ఉన్నం వీరేందర్,పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ దారావత్ కిషన్,బన్సిలాల్. గౌసుద్దీన్.దారావత్ వికాస్.బొల్లి అప్పారావు.ముని హీరాలాల్ చిత్రపటాన్ని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి ఓదార్చారు.టీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు మీ పండగ ఉంటుందని ఎలాంటి ఇబ్బందులు వచ్చిన అధైర్య పడవద్దు వారన్నారు.మాజీ జిపీటీసీ జగన్ నాయక్. ఉన్నం వీరేందర్ హత్తిరం దారావత్ వికాస్

## పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల నమోదు ప్రక్రియలో ఈ- పాస్ వెబ్సైట్ నందు నూతన మార్గదర్శకాలు

### -ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల ప్రధానాచార్యులు విద్యార్థులకు అవగాహన కల్పించాలి
### -షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ




ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్): 2024-25 విద్యా సంవత్సరమునకు గాను ఖమ్మం జిల్లా లోని అర్హులైన ఎస్సీ విద్యార్థుల పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనముల నమోదుకు సంబంధించి నూతన విధి విధానాలు కేంద్ర ప్రభుత్వ మార్గధార్శకాలకు అనుగుణంగా ఇ-పాస్ వెబ్ సైట్ నందు మార్పు చేయడం జరిగిందని,దీని ప్రకారం ప్రతి అర్హులైన విద్యార్థి పేరు యస్.యస్.సి మెమోలో ఉన్న విధంగానే ఆధార్ నందు ఉండాలని,విద్యార్థి ఆదాయ పరిమితి రూ.2,00,000/- నుండి రూ.2,50,000/- లకు పెంచడం జరిగిందనీ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

**ఇ-పాస్ లో నమోదు ప్రక్రియ: మొదటి దశ:**మొదటగా విద్యార్థి ఇంటర్నెట్ సెంటర్ నందు యస్.యస్.సి వివరాలు ఆధార్ కార్డ్ వివరాలతో సరిపోలిన తర్వాత మాత్రమే తాత్కాలిక 12 అంకెల ఇ-పాస్ ఐ.డి ఇవ్వబడుతుంది. ఒకవేళ విద్యార్థి యస్.యస్.సి మెమోలో పొందు పరిచిన వివరాలు ఆధార్ వివరాలతో సరిపోనియెడల దగ్గరిలోని మీసేవ కేంద్రం లొ ఆధార్ వివరాలు సరిచేసుకొనవలెను.

**రెండవ దశ:** తదుపరి అట్టి ఇ-పాస్ ఐ.డి నెంబర్ తో దగ్గరిలోని మీసేవ కేంద్రం వద్ద బయో మెట్రిక్ వేయవలసి ఉంటుంది.

**మూడవ దశ:**బయో మెట్రిక్ అనంతరం విద్యార్థి దగ్గరిలోని ఇంటర్నెట్ సెంటర్ ను సంప్రదించి పూర్తి స్థాయి నమోదు ప్రక్రియ పూర్తి చేసి సంబంధిత ధృవ పత్రాలు జతపరచి సంబంధిత కళాశాలలో సమర్పించాలని,ఇట్టి విషయమై ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాల ప్రధానాచార్యులు వారి కళాశాలలోని విద్యార్థినీ, విధార్థులకు ఈ నమోదు ప్రక్రియ పైన అవగాహన కల్పించాలని కోరారు.

## వేద పాఠశాలకు ఐరన్ టేబుల్ బహుకరణ




వైరా.సూర్యమేజర్ న్యూస్::-
వైరా లయన్స్ క్లబ్ వారి ఆధ్వ ర్యంలో పుతుంబాక ఇంద్రాణి వేద పాట శాలకు ఐరన్ టేబుల్ ను బహుకరించారు అనంతరం వేదపాఠశాల లో వేద పాఠశాల ఆచార్య దంప తులకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర రావు గడి యారం బహుకరించి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో సెక్రటరీ అబ్బూరి రమేష్ చింతో జు నాగేశ్వరరావు చింతోజు సీత హను మాయమ్మ చెరుకూరి శ్రీనివాసరావు వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలకు ఎంపికైన విఎం బంజర్ హై స్కూల్ విద్యార్థులు




పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...
జిల్లా స్థాయి కబడ్డీ క్రీడ పోటీలకు పెనుబల్లి మండల విద్యార్థి, విద్యార్థులు ఎంపిక అయ్యారు. పెనుబల్లి మండలం విఎం బంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల విద్యార్థినులు జిల్లాస్థాయి అండర్ 14 కబాడీ బాలికల విభాగానికి బి. అహల్య, ఆర్ కీర్తన ఎంపికయ్యారు. జిల్లాస్థాయి బాలురు సీనియర్ విభాగానికి సిహెచ్. రవీంద్ర ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి ఎస్ సత్యనారాయణ, ఆప్ చైర్మన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

## అల్ ఇండియా బంజారా సేవ సంఘ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా..

### -భూక్య రాంకిషోర్ నాయక్




సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్29) మండల పరిధిలోని భాగ్యనగర్ తండాకు చెందిన రాంసోర్ అల్ ఇండియా బంజారా సేవ సంఘ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా భూక్య రాంకిషోర్ నాయక్ ను నియమించడం జరిగింది. దీనికి సంబంధించి నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షుడు సభావత్ రాజు నాయక్ గారి చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. ఈసందర్భంగా భూక్య రాంకిషోర్ నాయక్ మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షుడుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ కు ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను బంజారా జాతి అభ్యున్నతి కోసం పని చేస్తానని తెలిపారు.

## శ్రీ కోటమైసమ్మ తల్లి జాతర ఆహ్వాన పత్రిక విడుదల..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణి(కారేపల్లి, సెప్టెంబర్ 29 )మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో కొలువై ఉన్న కోటమైసమ్మ తల్లి జాతర నిర్వహణకు సంబంధించిన ఆహ్వాన పత్రికను దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం విడుదల చేశారు.వచ్చే నెల 3వతేదీ నుండి 12వ తేదీ వరకు ఆలయంలో అమ్మవారి శరన్నవరాత్రులను నిర్వహించనున్నట్లు దేవాదాయశాఖ ఈఓ కొండకింది వేణుగోపాలాచార్యులు తెలిపారు.అందుకు సంబం ధించిన అన్ని రకాల ఏర్పాట్లును పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పర్సా పట్టాభిరామారావు, ఆలయ ప్రధాన అర్చకుడు కొత్తలంక కైలాసశర్మ, దేవాదాయశాఖ సిబ్బంది పగడాల మోహనకృష్ణ, ముదు మోహన్, పర్సా సాయి తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా పురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవం

## -సమ్మెట ఉమాదేవికి 'భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం' -స్మారక పురస్కారం ప్రదానోత్సవం - కథల, కవితల పోటీల విజేతలకు బహువుతులు అందజేత

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ప్రముఖ సాహితీ సంస్థ పురిమళ్ల ఫౌండేషన్ 6వ వార్షికోత్సవం ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్‌లో ఆదివారం వైభవంగా జరిగింది. ప్రతి ఏటా ఉమ్మడి ఖమ్మంలోని లబ్ధిప్రతిష్టులైన కవులకు, రచయితలకు అందిస్తున్న 'భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం' స్మారక పురస్కారాన్ని ఈ ఏడాది ప్ర ముఖ రచయిత సమ్మెట ఉమాదేవికి వార్షికోత్సవ సభలో అందచేశారు. అనంతరం జాతీయ స్థాయిలో నిర్వహించిన పురిమళ్ల శ్రీరాములు స్మారక కథల, పురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నగదు బహువుతులు అందచేసి సన్మానించారు. తొలుత పురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు పురిమళ్ల సునంద అధ్యక్షతన జరిగిన సభలో కథల, కవితల సంకలనాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రముఖ రచయిత శ్రీకంఠ స్ఫూర్తి మాట్లాడుతూ ప్రతి ఏటా పోటీలు నిర్వహించి విజేతలకు బహువుతులతో పాటు వారి కథలు, కవితలన్నింటిని పుస్తకంగా మలిచి కానుకగా అందజేయడం అభినందనీయమన్నారు. ప్రతి కవి తన చుట్టూ ఉన్న సమాజాన్ని పరిశీలిస్తే అనేక కథలు, కవితలు పుట్టుకొస్తాయన్నారు. ఈ ఏడాది అద్భుతమైన కథలు వచ్చాయన్నారు. అన్నీ సామాజిక మార్పును కోరుకునేవే ఉన్నాయన్నారు. ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ పురిమళ్ల సునంద చేస్తున్న సాహిత్య సేవను కొనియాడారు. సాహితీ కిరణం మాసపత్రిక ఎడిటర్ పొత్తూరి సుబ్బారావు మాట్లాడుతూ పురిమళ్ల సునంద తను రాయడమే కాదు అటు పిల్లలతోనూ, ఇటు వర్ధమాన రచయితలతోనూ రాయిస్తుండడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కవిత, కథల పోటీల విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ సాహితీ మాసపత్రిక 'ప్రస్థానం' ఎడిటర్ సత్యాజీ మాట్లాడుతూ పురిమళ్ల సునంద తన తాత పురిమళ్ల శ్రీరాములు, చెల్లెలు పురిమళ్ల పద్మజ పేరుతో పోటీలు నిర్వహించి బహువుతులు అందజేయడం అభినందనీయమన్నారు. ఖమ్మం సాహిత్యానికి పెద్ద గుమ్మమని, ఇక్కడి సాహితీ సంస్థలు ఎనలేని సాహితీ సేవ చేస్తున్నాయని, అందులో పురిమళ్ల ఫౌండేషన్ ముందుందని కొనియాడారు. ప్రతి ఏటా ఇచ్చే భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం' స్మారక పురస్కారం ఈ ఏడాది సమ్మెట ఉమాదేవికి ఇవ్వడం సరైన నిర్ణయమన్నారు. ఈ మేరకు విజేతలను, పురస్కార గ్రహీతలను అభినందించారు. పురిమళ్ల ఫౌండేషన్ వెలువరించిన పుస్తకాన్ని అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం సమీక్షించారు. అనంతరం కవులను సన్మానించారు. ఈ సందర్భంగా విజేతలైన కవులంతా తమ స్పందనను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో పురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకుల్లో ఒకరైన భోగోజు ఉపేందర్‌రావు, అక్షరాల తోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్, నంది అవార్డు గ్రహీత దేవేంద్ర, ప్రముఖ కవులు కపిల రాంకుమార్, పొత్తూరి సీతారావురావు, ఇబ్రహీం నిర్గుణ్, రమణ, కొండ్రు బ్రహ్మం, కొమ్మవరపు కృష్ణయ్య, కన్నెగంటి వెంకటయ్య, ఫణిమాధవి, తాళ్లూరి రాధ, మద్దినేని జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**కథల, కవితల పోటీల విజేతల్లో సన్మాన గ్రహీతలు వీరే...**

పురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీల్లో మొదటి బహువుతిని ఎస్‌వికె సంహితనాయుడు(హైదరాబాద్), ద్వితీయ బహువుతిని కంచర్ల శ్రీనివాస్(ఖమ్మం) అందుకున్నారు. ప్రోత్సాహక బహువుతులను పొత్తూరి సీతారావురాజు(కాకినాడ) అందుకున్నారు. పురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీల్లో మొదటి బహువుతిని నాంపల్లి సుజాత(హైదరాబాద్), ద్వితీయ బహువుతిని చింతం రవ్వేష్(జగిత్యాల), తృతీయ బహువుతిని పొత్తూరి సీతారామారాజు(కాకినాడ) అందుకున్నారు. ప్రోత్సాహక బహువుతిని అవ్వారు శ్రీధర్‌బాబు (నెల్లూరు) అందుకున్నారు. వీరికి నగదు బహువుతులు అందచేసి సన్మానించారు.

**భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారం గ్రహీతలు వీరే :**

ప్రతి ఏటా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సాహితీ వేత్తలకు అందించే 'భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం' స్మారక పురస్కారాన్ని 2019లో ప్రారంభించారు. తొలి ఏడాది అభినవ మొల్ల చక్రవర్తుల







లక్ష్మీనర్సమ్మకు, 2020లో పొత్తూరి వేంకటసుబ్బారావుకు, 2021లో దిలావర్‌కు, 2022లో బైరి ఇందిరకు, 2023లో తాటికొండాల నర్సింహారావుకు అందచేశారు. ఈ ఏడాది 2024 పురస్కారాన్ని ప్రముఖ రచయిత్రి సమ్మెట ఉమాదేవికి అందచేశారు. పురస్కారంతో పాటు ఆమెకు పది వేల నగదు బహువుతిని అందచేసి సన్మానించారు.

**సమీక్షల సమాహారం పుస్తకావిష్కరణ**

జాతీయ స్థాయిలో పురిమళ్ల ఫౌండేషన్ నిర్వహించిన పుస్తక సమీక్షల పోటీల్లో విజేతలైన విద్యార్థుల సమీక్షలతో కలిపి పుస్తకం వెలువరిచారు. ఈ పుస్తకాన్ని పురిమళ్ల ఫౌండేషన్ 6వ వార్షికోత్సవంలో పుస్తక సమీక్షలు రాసిన విద్యార్థుల చేతనే ఆవిష్కరించారు. అనంతరం పురిమళ్ల సునంద మాట్లాడుతూ కథలు, కవితలు రాయడం సులభం, ఈ విద్యార్థులు ప్రముఖ కవుల పుస్తకాలను సమీక్ష చేసి పంపి పోటీల్లో విజేతలుగా నిలవడం అభినందనీయమన్నారు. ఈ సంద్భంగా బాలరచయితలకు సర్టిఫికెట్లు అందచేసి అభినందించారు.

# తిమ్మరావుపేట డబుల్ బెడ్ రూమ్‌లకు మోక్షం



**ఏన్కూరుసూర్య మేజర్ న్యూస్**

తిమ్మారావుపేట గ్రామంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడం కోసం అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. 2016లో 40 ఇండ్లకు అప్పటి బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ శంకుస్థాపన చేశారు. అప్పటినుండి నేటి వరకు నిర్మాణాలు పూర్తి కాలేదు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం పంచాయ తీరాజ్ శాఖ డి ఈ కరుణాకర్ రెడ్డి, ఏఈ అనుషా లు పరిశీలించారు. పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణానికి నిధుల అంచనా వేశారు. అదేవిధంగా ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, డ్రైనేజీ, రోడ్ల నిర్మాణానికి సంబంధిత అధికారులు అంచనా వేసి కలెక్టర్ కు నివేదిక పంపనున్నట్లు డిఇ తెలిపారు. నిధులు మంజూరు కాగానే ఇండ్ల నిర్మాణం పూర్తి చేస్తామని డి ఈ తెలిపారు.

# మతం పేరుతో చిచ్చు పెడుతున్న బీజేపీ

## -ఘనంగా 50వ డివిజన్ పార్టీ శాఖ మహాసభలు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




భారత దేశంలో మూడోవ సారి బీజేపీ అధికారంలోకి రావడంతో మతల మధ్య చిచ్చు పెట్టడం వల్ల మతోన్మాదం పెరిగి దేశ అంతా అల్లకల్లోలం అవుతుందని సి పి.ఎం.ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం 50వ డివిజన్ చెరువు కట్ట బజార్ లో జరిగిన 50వ డివిజన్ పార్టీ శాఖ సీపీఎం మహాసభలు ఘనంగా ప్రారంభమయ్యాయి.. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు భూక్యా సక్రు జెండా ఆవిష్కరించారు. ఈ మహాసభలో పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ సిద్ధాంతము ప్రకారము మతాలు మధ్య రాజకీయ చిచ్చు పెట్టి దేశంలో అశాంతి వుండే విధంగా ఆరెస్సెస్ ప్రయత్నం చేస్తుంది అని ఆరోపించారు. బీజేపీ,ఆర్ఎస్ఎస్ ఈ రెండు కవలు పిల్లలు అని, ఆర్ఎస్ఎస్ ఆదేశాలు మేరకు మైనార్టీలపై బిజెపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. బిజెపి దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగింది అని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏమి తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. హిందువులు పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారని విమర్శించారు. ఒక పక్క నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకీ రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో బీజేపీ కి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింతగా తీసుకుని వెళ్ళాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు టి విష్ణు వర్ధన్, ఖమ్మం టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్,నగర నాయకులు భుక్యా ఉపేంద్ర , ఫకీరు సాహెబ్, బి ముత్తయ్య, రామారావు, మల్లికార్జున్ రెడ్డి, రాజేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. నూతన శాఖ కార్యదర్శులు గా తిరిగి ఏటా రాజేష్, బి సాగర్ ఎన్నికయ్యారు.

# ప్రగతిశీల ఉద్యమ దిక్సూచి పి.డి.ఎస్.యు

## -అక్టోబర్ 21న ఖమ్మం నగరంలో జరిగే అర్థ శతాబ్ది ఉత్సవ సభను విజయవంతం చేయండి

## -టి.పి.టి.ఎఫ్ సీనియర్ నాయకులు బాబురావు, -పూర్వ పిడిఎస్యు నాయకులు రామ్మోహన్

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఉభయ ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణ కేంద్రంలో అక్టోబర్ 21వ తేదీన నిర్వహించే అర్ధ శతాబ్దోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ.. పూర్వ, ప్రస్తుత విద్యార్థుల, అధ్యాపకుల, మేధావులతో సన్నాహక సమావేశం పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టి పి టి ఎఫ్ సీనియర్ నాయకులు బాబురావు, పూర్వ పిడిఎస్యూ నాయకులు రామ్మోహన్ పూర్ణచంద్ర రావు , శేఖర్ మాట్లాడుతూ...తెలుగు నేలపై విద్యార్థి ఉద్యమ చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్న పిడిఎస్యు తన 50 ఏళ్ల ప్రస్తానపు శతాబ్దోత్సవ సభ నిర్వహించుకోవడం చారిత్రక సందర్భం అన్నారు. దోపిడీ, పీడన, అణచివేత, ప్రైవేటీకరణలాంటి విపత్తుల ప్రతి సందర్భంలో పిడిఎస్యు సమరశీల విద్యార్థుల పోరాటం సువర్ణఅక్షరాల లికితమన్నారు. గత తెగువ, స్ఫూర్తి, పోరాట పటిమతో కులోన్మాదానికి, మతోన్మాదానికి, హిందుత్వ పాసిజానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని, కలిసి వచ్చే శక్తులను కలుపుకొని మరింత శక్తివంతంగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే




శతాబ్దోత్సవ సభ నిర్వహణ కొత్త సత్తువనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల వాదులు, విద్యార్థులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు, పూర్వ నాయకులు తిరుమల రావు విప్లవ కుమార్ విజయ్ రాజేంద్రప్రసాద్ గిరి వెంకన్న శేఖర్ ప్రకాష్ రవి జానకి లక్ష్మీనారాయణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిపిటీఎఫ్ నాయకులు బాలు సార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్ పూర్వ నాయకులు మంజుల, ప్రస్తుత నాయకులు రాజేష్ ప్రణయ్ భాను పూర్వ ప్రస్తుత నాయకులు పాల్గొన్నారు.

# విజేతలకు ట్రోఫీలు అందజేసిన పోలీస్ కమిషనర్








**సూర్య ప్రతినిధి ఖమ్మం సెప్టెంబర్ 29**

ఆటల్లో గెలుపోటములు సహజమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. సిటీ పోలీస్ శిక్షణ కేంద్రం పరేడ్ మైదానంలో ట్రైనీ కానిస్టేబుళ్ల రెండు రోజుల గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఆదివారం గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యతిథిగా హజరైన పోలీస్ కమిషనర్ ముందుగా క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ ఈవెంట్లలో పోటీ స్ఫూర్తిని మెచ్చుకుంటూ విజేతలకు ట్రోఫీలు, పతకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ...పోలీస్ శిక్షణ కేంద్రంలో విజయవంతంగా తొమ్మిది నెలల శిక్షణ కాలం రెండు నెలలలో పూర్తి కానున్న నేపథ్యంలో ఈ ఆటల పోటీలు మరింత ఉత్సాహాన్ని, ఉపశమనాన్ని పెంపొందించడానికి దోహదపడుతుందని అన్నారు. గెలుపు, ఓటములు సమానంగా స్వీకరించి ఇదే టిమ్ స్ఫూర్తితో ముందుకు సాగుతూ ఉత్తమ ప్రతిభ కనబర్చాలని అకాంక్షించారు. కార్యక్రమంలో సిటిసీ ప్రిన్సిపల్/ అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్ , ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయబాబు, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఏసీపీలు రవి, సాంబరాజు, ఆర్ ఐ అప్పాలనాయుడు, నాగుల్ మీరా సిఐలు హనూక్, రాజిరెడ్డి, రమేష్, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఆమేర్ అలీఖాన్‌కు సన్మానం

**సూర్య ప్రతినిధి ఖమ్మం సెప్టెంబర్ 29**

ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం ఆమేర్ అలీఖాన్ తొలిసారి ఖమ్మం నగరంలో స్థానిక టీఎన్‌జీఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఆయన పాల్గొన్న సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పులబొకేలు, షాలువాలతో ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వీరనారిమణుల ఆశయసాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భుక్యా ఉపేంద్రాబాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల జాన్సీ, జిల్లా ఉపాధ్యక్షురా భుక్యా జ్యోతి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకుడు బాణోత్ భద్రునాయక్, డాక్టర్ కేవీ.క్రిష్ణారావు, అబ్దుల్ రహమాన్ పాల్గొన్నారు.



# మైనారిటి గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ జనాబ్ ఆమిర్ అలీఖాన్ కు వినతి పత్రం



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం నగరంలో టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో నూతనముగా మ్మెల్సీగా ఎన్నికైన జనాబ్ ఆమిర్ అలీఖాన్ ఆత్మీయ సన్మాన సమావేశంలో మైనారిటి గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం వారు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు . ప్రభుత్వము ద్వారా ఆర్.యం.పి.పి.యం.పి లకు గుర్తింపును మరియు మెడికల్ కౌన్సిలింగ్ దాడులు నిలిపివేసి, అక్రమముగా పెట్టిన కేసులను ఎత్తివేయాలి, 50 సం॥ల వయస్సు దాటిన ఆర్.యం.పి.-పి.యం.పి లకు పెన్షన్ ఇప్పించుట - నిరుపేద ఆర్. యం.పి. పి.యం.పి లకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు లేక ఇండ్ల స్థలములను ఇప్పించాలని కోరారు. గతంలో వై. ఎస్. రాజశేఖర్రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయములో ఆర్.యం.పి-పి.యం.పి లకు ప్రత్యేక శిక్షణ మరియు గుర్తింపు కొందరికి మాత్రమే ఇచ్చినారు . తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత టి. ఆర్. యస్ ప్రభుత్వం ఏర్పడి , ఆర్.యం.పి - పి.యం.పిలకు శిక్షణ గుర్తింపు ఇస్తామని గత టి.ఆర్.యస్ ప్రభుత్వం మెనిఫెస్టోలో హామీ ఇవ్వడం జరిగింది. 10 సంవత్సరాలు గడిచినా వారు ఇచ్చిన హామీ అమలు పర్చలేదు, ఇప్పుడు మన కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చినది. కాంగ్రేస్ ప్రభుత్వ మెనిఫెస్టో ప్రకారం ఆర్.యం.పి - పి.యం. పిలకు మరల శిక్షణ కొనసాగింపు మరియు సర్టిఫికేట్స్ ఇచ్చే కార్యక్రమమును త్వరగా కొనసాగించే విధముగా ప్రభుత్వము తరపున తమరు చూడాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యస్.కె. హసన్ , జిల్లా జనరల్ సెక్రటరీ యస్.కె. జానిమియా , కోశాధికారి యస్.కె. బాబుసాహెబ్ , జిల్లా గౌరవ అధ్యక్షులు యస్.కె. హసన్ , సంఘం వ్యవస్థాపకులు యస్.కె. నజీరుద్దీన్ , జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఖాసీం , షేక్ చంద్ పాషా , జిల్లా జాయింట్ సెక్రటరీ షేక్ పాషా , జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ మహ్మద్ సాహెబ్ , ప్రచార కార్యదర్శులు షేక్ అమీర్ , షేక్ జాని (శ్రీరాంగిరి) , కార్యదర్శులు షేక్ అబ్దల్, షేక్ మస్తాన్ పాషా , జిల్లా ఎగ్జిక్యూటీవ్ సభ్యులు షేక్ మన్సూర్ అలి , షేక్ షాజహాన్ , షేక్ నబి , షేక్ అలీ , షేక్ అహ్మద్ పాషా , షేక్ వలి , షేక్ మహిమూద్ షేక్ బాజీ , షేక్ రబ్బాని , షేక్ నబీ , షేక్ ఇషాక్ పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజును సత్కరించిన శ్రీమణికంఠ మహా పాదయాత్ర భక్తులు



**సూర్య (మేజర్ న్యూస్):**

హైదరాబాద్ పాతబస్తీకి చెందిన శ్రీమణికంఠ మహా పాద యాత్ర భక్తులు మున్నూరుకాపు ప్రముఖులు ఆకుల రజిత్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పుస్తే శ్రీకాంత్ గార్ల ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర చేత మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరిం పజేశారు. ఈ మహా పాదయాత్ర వచ్చే నెల 17వతేదీన పాతబస్తీ గౌలిపురా నుంచి ప్రారంభమై కేరళలోని శబరిమలై అయ్యప్ప స్వామి ఆలయానికి బయలుదేరుతుంది. ఎంపీ వద్దిరాజును కలిసిన వారిలో పవన్ రెడ్డి, కృష్ణ గురుస్వామి,యశ్వంత్, గోపాల్ రెడ్డి గురుస్వామి,హిమగిరి తదితరులు ఉన్నారు

# ఖమ్మంలో లేజర్ మ్యూజికల్ ఫౌంటేన్ ఎగ్జిబిషన్ ప్రారంభం

## -ముఖ్యఅతిథిగా మేయర్ పూనుకొల్లు నిరజ

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

దసరా పండగ సందర్భంగా ఖమ్మం నగరంలో పెవిలియన్ గ్రౌండ్ మైదానంలో ఏర్పాటు చేసిన లేజర్ షో ఫెస్టివల్ ఎగ్జిబిషన్ ను నగర మేయర్ పూనుకొల్లు నిరజ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దసరా పండగ సందర్భంగా పిల్లలకు, పెద్దలకు, యువతకు అన్ని వయసుల వారికి ఆహ్లాదం కలిగించే విధంగా ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడం సంతోష్కరంగా ఉందన్నారు. పట్టణ ప్రజలు సాయంకాలం వేల కుటుంబ సమేతంగా వచ్చి ఆనందంతో గడపాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వాకులు బాలశౌరి, అప్పిరెడ్డి, అచ్చయ్య లు మాట్లా డుతూ 45 రోజుల పాటు ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతుందని తెలియ జేశారు. ఈ ఎగ్జిబిషన్లో అద్భుతమైన లేజర్ ఏర్పాటు చేయబడిందని దీనితోపాటు ఎంటర్టైన్మెంట్ కోసం 80 ఫీట్ల



జాయింట్ వీల్, బెంగళూరు పాలిసే 100 అడుగుల ముఖద్వారం, మేరీ కొలంబస్, బ్రేక్ డాన్స్, డ్రాగన్ ట్రైన్, క్రాస్ వింగ్ తో పాటు అనేక రకాల స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో



కార్పోరేటర్ కమర్తపు మురళి, పాలెపు వెంకటరమణ, బుడిగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసలను సన్మానించిన

## -జిల్లా శ్రీ గోకుల కృష్ణ సేవా సమితి సభ్యులు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

శ్రీ గోకుల కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నేల కొండపల్లి మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు కు కమిటీ సభ్యులు అందరూ కలిసి పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ... వెన్నపూసల మార్కెట్ చైర్మన్గా రాణిస్తూ అందరి మన్నలను పొందాలని కోరారు.పదవుల కంటే ప్రజల అభిమానం ముఖ్యమని తెలిపారు. అందరం కలిసి సన్మానించడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మూడు ముంటల గంగరాజు,కార్పొరేటర్ వలరాజ్,శ్రీనివాస్,ఇర్ల ప్రసాద్, మేఘాల శ్రీనివాస్ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ వారిచే ఖమ్మం నగరంలోని నయాబజార్ స్కూల్ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది 47వ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు జాకీర్ ప్రోద్బలం తో ఏర్పాటు చేయబడ్డ వైద్య శిబిరంలో ఖమ్మం నగరంలోని సీనియర్ డాక్టర్లు అందరూ సేవలందించారు.. వరద ప్రభావానికి లోనై వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 46 47 48 డివిజన్ల ప్రజలకు ఈ వైద్య శిబిరం ఎంతో ఉపశమనం కలిగించింది .. చిన్నపిల్లలు ,పెద్దలు, వృద్దులు ఇలా ప్రతి ఒక్కరిని వైద్యులు పరీక్షించి అన్ని రకాల టెస్టులు చేసి వారికి కావలసిన మందులు అందించడం జరిగింది. ఈ యొక్క ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన నగర కాంగ్రెస్ పార్టీ ఓ బి సి చైర్మన్ బాణాల లక్ష్మణ్ మా ప్రాంత ప్రజల ఆరోగ్యాలని పరీక్షించి వారికి కావలసిన అన్ని రకాల మందులు అందించిన కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఖమ్మం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు...

# పి డి ఎస్ యు పూర్వపు విద్యార్ధుల ఆత్మీయ సమ్మేళన సభ

## -జార్జిరెడ్డి,జంపాల ప్రసాద్,శ్రీపాద శ్రీహరి ని ఆదర్శంగా తీసుకోవాలి

## -పూర్వపు విద్యార్థి నాయకులు కర్నాటి రవీందర్,బి.తిరుపతిరావు






**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

కేంద్రంలో పి డి ఎస్ యు 50 సంవత్సరాల పూర్వపు ప్రస్తుత విద్యార్థుల సమ్మేళన సభ మండల కేంద్రంలో పోరుకు విద్యార్థి నాయకుడు సన్నాయిల రమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. పూర్వ విద్యార్థుల సమ్మేళన సభలో పూర్వపు పి డిఎ స్ యు విద్యార్థి నాయకులు కర్నాటి రవీందర్,ప్రముఖ న్యాయవాది,ప్రముఖ న్యాయవాది తిరుమల రావు మాట్లాడుతూ... పూర్వపు విద్యార్థులు జార్జిరెడ్డి,జంపాల ప్రసాద్, శ్రీపాద శ్రీహరి ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పూర్వపు ప్రస్తుత విద్యార్థి నాయకులు అలనాటి విద్యార్థి ఉద్యమ నాయకులని గుర్తు చేసుకోవాలని కోరారు. ఈనెల 30వ తారీఖున హైదరాబాదులో ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే పి డి ఎస్ యు 50 సంవత్సరాల స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయాలని పూర్వపు పుస్తకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు పుస్త విద్యార్థి నాయకులు గోగినేని సీతారామ రావు, శివరాం, మారగాని నాగయ్య,సి వై పుల్లయ్య, పగిడి కత్తుల రామదాసు, వి నాగేశ్వరరావు ,చిర్రా రవి,పెద్దపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.పమ్మి రవి,విజయ్ ఆటపాటలతో సబికులను ఉత్తేజపరిచారు.

# బీజేపీ ని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలి

## -స్థానిక సమస్యల పై క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేయండి

## -బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



బీజేపీ ని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. మండలం లోని సుర్దేపల్లి గ్రామంలో ఆదివారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు.ప్రతీ కార్యకర్త సభ్యత్వ నమోదు లో సైనికుల్లా పని చేయాలని అన్నారు. ప్రజా సమస్యల పై క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేపట్టాలని అన్నారు.ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.పంచాయతీ ఎన్నికలలో పార్టీ సత్తా చాటేలా పని చేయాలని అన్నారు.ప్రతీ బూత్ లో 200 మంది సభ్యత్వం చేర్పించాలని అన్నారు. పార్టీ -తిరుగులేని శక్తి గా నిలపాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సమస్యలను గాలికొదిలేసిందని అన్నారు.రుణమాఫీ విషయంలో ప్రభుత్వం తీరుపై రైతులు మండిపడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జి కర్మలపూడి విజయ భాస్కర్,సతీష్,కే గోపి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లుఇవ్వాలి

### దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజ్

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాచలం పట్టణ%శీ% ఏఎంసీ కాలనీలో దళిత ప్రజా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆదివారము జరిగిన సమావేశమునకు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లాడి జయరాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.అర్హులైన పేదలకు నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత బి ఆర్ ఎస్ పరిపాలనలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించారని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణంలో జాప్యం చేసి ప్రజలకు పంపకం చేయకుండ ప్రజలను గత పది సంవత్సరాల కాలం పాటు మాయమాటలతో మోసం చేశారని ఆయన విమర్శించారు.. కాంగ్రెస్ ప్రభుత్వము ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రేవంత్ రెడ్డి సర్కార్ అధికారం చేపట్టి తొమ్మిది నెలలు గడుస్తున్న నేటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం ప్రజలని మోసం చేయడమే అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. అనేకమంది నిరుపేదలు సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇండ్లు నిర్మించుకోవడానికి రూ 5 లక్షలు ఇస్తామని ప్రకటించిందని ఇచ్చిన మాటకు సీఎం కట్టుబడి ఉండి ఆ పథకం అమలు చేయాలని కోరారు. ఎన్నికలకు ముందు



అన్ని రాజకీయ పార్టీల నాయకులు పేదల ఓట్ల కోసం నెరవేర్చలేని వాగ్దా హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత పేదలు ఊసు ఉండదని పేదలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారని మండిపడ్డారు.నిరుపేదల సొంత ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వం అయినా నెరవేస్తుందని ప్రశ్నించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని ఆశపడి కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రజలు అధికారం కట్టబెట్టారని అన్నారు. కనుక గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆయా%శీ% లో నిర్మాణాలు పూర్తిచేసి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయకుండ వెయిటింగ్ లిస్టులో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన నిరుపేదలకు ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు..ఈ కార్యక్రమంలో యేసు, కనకరాజు, శీను, నాని, హుస్సేన్, శ్యాము, రామకృష్ణ, సాగర్ తదిటరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఎలక్ట్రిషన్, టెక్నీషియన్ కార్మికుల సమస్యల పరిష్కరానికి కృషిచేస్తా

### మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి





కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రిషన్స్ అండ్ టెక్నీషియన్స్ ట్రేడ్ యూనియన్, జనరల్ బాడీ సమావేశం స్థానిక ఉర్దూఘర్‌లో కొత్తగూడెం భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి యూ కుమార్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నయీమ్ ఖురేషి మాట్లాడుతూ ప్రతి ఎలక్ట్రిషన్ తమ వృత్తి లో తీసుకోవాలసి జాగ్రత్తల గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్రా ప్రైవేట్ ఎలక్ట్రిషన్, టెక్నీషియన్ ట్రేడ్ యూనియన్ కార్మికుల సమస్యల పరిష్కరానికి ఎల్లపుడు కృషిచేస్తానని తెలిపారు. రాష్ట్ర ఎలక్ట్రీషియ ట్రేడ్ యూనియన్ వ్యవస్థాపకులు జడల అంజయ్య నయీమ్ ఖురేషిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర యూనియన్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు జడల అంజయ్య కార్మికుల నిద్దేశించి ప్రసంగించారు, ఈ కారిక్రమంలో అసిస్టెంట్ లేబర్ కమీషనర్ షార్ఫుద్దీన్, సివిల్ ఇంస్ట్రక్టర్ హెప్సిబా,ఖమ్మం జిల్లా ఆదక్షులు బాలరాజు, జాయింట్ సెక్రటరీ రఘురామ్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి షైక్ హసీమ్ షరీఫ్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు ఎండీ.షరీఫ్ , కొత్తగూడెం టౌన్ అధ్యక్షులు ఎండీ, సమద్ , జిల్లాల ఎలక్ట్రిషన్ అధ్యక్షులు,చుంచుపల్లి అధ్యక్షులు బాలకృష్ణ, మండలాల కార్యదర్శులు, ఎలక్ట్రిషన్ సభ్యులు,ఏ డబ్ల్యు ఎస్ ప్రెసిడెంట్ ఎండి అమీర్ ఖాద్రి, సెక్రెటరీ బాబు జాని ఖాన్, ఎండి జమాల్, ఫజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతికి మనం సహకరిస్తే, ప్రకృతి మనల్ని కాపాడుతుంది : జయరాజు





**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)** – మనకు అందనంత స్థాయిలో, విభిన్న రంగాల్లో తన ప్రతిభని కనబరుస్తూ..సామాజిక, సాహిత్య, రంగాల్లో ఎన్నో అద్భుత ఆవిష్కరణలు చేస్తున్న జయరాజును, ఆ ప్రకృతి నిండు నూరేళ్లు కాపాడుతుందని బాలోత్సవ్ జాతీయ కన్వీనర్ డాక్టర్. వాసిరెడ్డి రమేష్ బాబు అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై, స్థానిక ప్రకృతి ఆశ్రమంలో చికిత్స పొంది, తిరిగి వెళుతున్న సందర్భంగా ఆదివారం, బస్టాండ్ సమీపంలో గల ప్రకృతి ఆశ్రమంలో, ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సామాజిక, సంస్కృతిక అంశాలతో పాటు బుద్ధిజంను, ప్రకృతి ప్రేమను సమాజంలోని కిందిస్థాయి వరకు అర్థమయ్యేలా, పాటలు రాస్తూ, పాడుతూ సాధారణ ప్రజల మనసులను దోచుకున్న ప్రకృతి కవి జయరాజు అని అన్నారు. అలాంటివారికి, ఎలాంటి అనారోగ్యం వచ్చినా ప్రకృతి వారిని కాపాడుతుందని ఆయన తెలిపారు. అనంతరం స్థానిక ప్రకృతి ఆశ్రమం వ్యవస్థాపకులు, ప్రకృతి కవి, ప్రజా గాయకులు జయరాజు మాట్లాడుతూ ప్రకృతికి మనం సహకరిస్తే, ప్రకృతి మనల్ని కాపాడుతుందని అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన తనకు, కొత్తగూడెంలో ప్రకృతి ఆశ్రమంలో హెచ్.ఆర్. సుగుణా రావు ప్రకృతి వైద్యం అందించాడని అన్నారు. ఈ సందర్భంగా ఆయన్ను అభినందించారు. కొత్తగూడెంలో తనకున్న మిత్రులు చూపిన ఆత్మీయత, అనురాగాలను జీవితాంతం గుర్తుంచుకుంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. డా. బత్తుల కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన 'ఆత్మీయ సమ్మేళనం' లో ప్రకృతి ఆశ్రమం సభ్యులు మొక్కల వెంకటయ్య, డాక్టర్ కనకరాజు, సీనియర్ న్యాయవాదులు పురుషోత్తమరావు, రమేష్ కుమార్ మక్కడ్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, సుగుణారావు, కొచ్చర్ల కమలారాని, ఏజిఎం. గోనె శ్రీకాంత్, ముస్తఫా, ఆనంద్, మాజీ జడ్పిటిసి వసంతక్క, జె.బాలశౌరి, యర్రా కామేష్, నాగ సీతారాములు, సింగ్ ఉపేందర్, మారపాక రమేష్, గాయకులు వెంకట ముత్యం, తుంపురి శివ, మాజీ ఎంపిటిసి శిరీష, సాగర్, మంగ తాయి, శోభారాణి, లక్మి, మొక్కల రాజశేఖర్, డా. వెంకట్, వేముల శ్రీను తదితరులు పాల్గొన్నారు. కే హెచ్ ప్రసాద్ వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా జయరాజు దంపతులను ప్రకృతి ఆశ్రమం సభ్యులు ఘనంగా సత్కరించి, సన్మానించి, అభినందనలు తెలియజేసి మొక్కలను అందించారు.

# మాల మహానాడు పట్టణ కమిటీ ఎన్నిక



### పట్టణ కమిటీ అధ్యక్షులు శనగ ప్రభాకర్

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు కొత్తగూడెం పట్టణ కమిటీ ని రాష్ట్ర సెక్రెటరీ జనరల్ (తాళ్ళపల్లి రవి జాతీయ అధ్యక్షుడు వర్గం )ఎస్. మధుసూదన్ రావు(చిన్ని )ప్రకటించారు.జిల్లా కమిటీ ని కూడ మాలమహానాడు విస్తృతకై విస్తరించడం జరిగింది.పట్టణ కమిటీ అధ్యక్షులు శనగ ప్రభాకర్, గౌరవ సలహాదారులుగా డబ్బటి గురుమూర్తి, ఆర్ల మల్లేష్, ఉపాధ్యక్షులు పోచంపల్లి సురేష్, గాదం రాజేందర్, తమ్మల్ల సాయి బాబు, బురికి రాజు, సత్తమ్మ, ప్రధాన కార్యదర్శి తాళ్ళ నాగేష్, సంయుక్త కార్యదర్సులు మొయ్య సూరి బాబు, శెట్టి కమలాకర్, ఎండ సాయి, కోరిమి సురేష్, బోనాల తమ్మారావు, ముఖ్య ప్రచార కార్యదర్సులుగా గడసాని వినేష్, కుక్కల శివ,ప్రచార కార్యదర్సులుగా బి . శ్రీనివాస్, మన్నెం శ్రావణ్ కుమార్, గుర్రముచ్చు లాలయ్య, పాల్తెటి సత్తి, ఎస్.నరేష్, కోశాధికారిగా ఎస్ కృష్ణ,కార్యవర్గ సభ్యులుగా గుర్రం మురళి, జి.సుధాకర్, వి.శ్రీనివాస్, కే .కళావతి లను ప్రకటించారు.

### జిల్లా కమిటీ విస్తరణ

జిల్లా కమిటీ విస్తరణలో భాగంగా ఉపాధ్యక్షులు శనగ పుల్లయ్య, ఏజ్జల శ్రీను, సంయుక్త కార్యదర్శి నక్కా నరసింహారావు, ప్రచార కార్యదర్శి దిబ్బ మధుసూదన్ లను ప్రకటించారు. ఈ సందర్బంగా మధుసూదన్ రావు ప్రసంగిస్తూ కమిటీ లు మున్సిపాలిటీ పరిధిలో అన్ని వ్వార్డులలో వార్డు కమిటీలు వేసి మాలమహానాడును బలోపేతం చేయాలని సూచించారు.జిల్లా కమిటీ నాయకులు జిల్లాలోని పట్టణాలు, మండలాలు, గ్రామ కమిటీ లు లేని ప్రాంతాలలో కమిటీ లు వేయాలని, జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ తో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రవీందర్, రాష్ట్ర అధికార ప్రతినిధి మేతిని లక్మి, జిల్లా మహిళా అధ్యక్షురాలు మేరుగు అనసూర్య, నాయకులు వెలగపూడి నాగయ్య,దాసరి రామరావు, వై. ప్రకాష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# అధిక దిగుబడిని ఇచ్చే మేలైన విత్త నాలపై అవగాహనా కార్యక్రమం

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)** –రైతు సోదరులు అధిక దిగుబడి నిచ్చే మేలైన విత్తనాల ఎంపిక పట్ల అవగాహణ కలిగి ఉండాలని ఆదివారం యాపల గడ్డ గ్రామంలో జీనెక్స్ సీడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన ప్రతినిది శ్రీపాల్ రెడ్డి రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. యాపలగడ్డ గ్రామానికి చెందిన అర్రెమ్ రాజు అనే రైతు హైబ్రీడ్ మొక్కజొన్న సింహ అనే విత్తనాలను ఎంచుకొని అధిక దిగుబడిని సాధించారని అన్నారు. ఆ రైతు చేనులో రైతు ప్రదక్షణ క్షేత్రము కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు విత్తనాల ఎంపికలో పూర్తి స్థాయిలో అవగాహణ కలిగి ఉండాలని తద్వారా మంచి దిగుబడులను సాధించుకోవచ్చునని రైతులకు సూచించారు. ఈ సదస్సుకు భారీ సంఖ్యలో రైతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీలర్స్ మానాల వెంకన్న,మానాల ప్రభాకర్, తిరుకోల్లూరి వెంకన్న, మానాల




ప్రణీత్, వ్యామసాని జనార్ధన్ కంపెనీ ప్రతినిధులు రాయుడు, జితేందర్, సతీష్ వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

# గోదావరి కర కట్ట ఎత్తు పెంచాలి






**స్లూయిస్ లు వెంటనే మరమ్మత్తులు చేయాలి..**

**ప్రజలు ఇబ్బందులు పడకుండ శాశ్వత పరిష్కారం చూపాలి..**

**సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు- సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బాల నర్సారెడ్డి**

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రతి ఏడాది వస్తున్న గోదావరి వరదల ముంపు నుండి భద్రాచలం పట్టణాన్ని కాపాడటం కోసం గోదావరి కరకట్ట ఎత్తు పెంచి కర కట్టను పటిష్టపరిచి స్లూయిస్‌లను వెంటనే మరమ్మత్తులు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చవెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు బాల నర్సారెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ అంబ సత్రం శాఖా మహాసభ సందర్భంగా వారు పాల్గొని సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. భద్రాచల పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని డంపింగ్ యార్డ్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై సిపిఎం దశలవారీ చేసిన ఉద్యమాలను వారు గుర్తు చేశారు. భవిష్యత్తులో భద్రాచల పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని కార్య ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. ముందుగా పార్టీ అరుణ పతాకాన్ని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి ఎగురవేశారు. చామకూరి ధనలక్ష్మి అధ్యక్షత జరిగిన సభ లో మచ్చ వెంకటేశ్వర్లు, ఎంబీ నర్సారెడ్డి బండారు శరత్ మాట్లాడారు. సిపిఎం పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయడమే సిపిఎం పార్టీ ఏ జెండా అని వారు అన్నారు. ఈ నేపథ్యంలో మహాసభలో పలు తీర్మానాలు చేశారు. ముందుగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనం గా నివాళు లు అర్పించారు. ఈ మహాసభలో వార్డు కన్వీనర్ చుక్కా మాధవరావు, శాఖా కార్యదర్శులు ధనలక్ష్మి, హైమావతి మేరీ, లక్ష్మి, రమణయ్య, లక్ష్మయ్య, సీతా మహాలక్ష్మి, మోహనకుమారి, ఉమా,భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండా తోటే సకల సమస్యల పరిష్కారం






**కమ్యునిజమే దేశానికి ప్రత్యామ్నాయం**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్**

**హనుమాన్ బస్తి లో సీపీఎం బహిరంగ సభ**

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)** –దేశానికే తలనొప్పిగా ఉన్న మతోన్మాద సమస్యలు పరిష్కారం కావాలంటే, అందరూ సమనపైన సమాజంలో ముందుకు సాగాలంటే ఎర్ర జెండా వల్లనే సాధ్యమని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్ అన్నారు. సిపిఎం పార్టీ శాఖల మహాసభల సందర్భంగా శాఖ కార్యదర్శి ఎన్ ఎస్ రాజు అధ్యక్షతన స్థానిక హనుమాన్ బస్తి లో ఆదివారం బహిరంగ సభ జరిగింది. ముందుగా సీపీఎం జెండా ను సీనియర్ నాయకులు భూక్యా బాబు ఆవిష్కరించారు. అనంతరం స్వర్గీయ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో రమేష్ మాట్లాడుతూ కమ్యునిజం పని అయిపోయిందని, ఎర్ర జెండా ఎక్కడా లేదని, ఎన్నికల్లో ఇక పని అయిపోయిందని, అన్నటువంటీ నోర్లు మూసుకొని విధంగా నేడు శ్రీలంకలో ఎర్ర జెండాను ఎగురవేసి దేశానికి తలమానికంగా నిలిచిన చరిత్ర నేడు ఉందన్నారు. అనేక సమస్యలు , సంక్షోభాలు ఎదుర్కొంటూ ప్రజల పాలన ప్రజాస్వామ్య యుతంగా చేయలేని స్థితి లో ఉన్నటువంటి వ్యవస్థలో మార్పు రావాలని కోరుకున్న జనం నేడు ఎర్ర జెండా వైపు చూసి అధికారం కట్టబెట్టారని అన్నారు. ఏనాటికైనా దేశానికి ప్రత్యామ్నాయం ఎర్ర జెండా ఒక్కటే నని తెలిపారు. భారత దేశ భవిష్యత్ కార్యాచరణ కు మార్క్సిజం అనేది దిక్సూచిగా నడుస్తుందన్నారు. సకల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎర్రజెండా కు ప్రజలు బ్రహ్మరథం పట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. దోపిడి కి వ్యతిరేకంగా ప్రజానీకం ఐక్యంగా ఉద్యమాలు నిర్మించాలని అన్నారు. ప్రజా ప్రజా పాలన పేరుతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల కాలంలో సంక్షేమ పథకాలను ప్రజల్లోనికి తీసుకెళ్లడంలో నిర్లక్ష్యం కారణంగానే ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. మాయ మాటలతో కాలయాపన చేయడానికిచూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని, తిరగబడ్డ తెలంగాణ గా మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలనీ పిలుపునిచ్చారు. ఈ సభలో సీపీఎం పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, సూరమ్ ఐలయ్య, వై వెంకటేశ్వరరావు, గిగులోత్ సక్రం, రాజ్ కుమార్, వాణి, హరి, గిరి, ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు రామ్ చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**30 ఏళ్ల తర్వాత కలుసుకొని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న మిత్రులు..**

**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1992–94 లో ఇంటర్మీడియట్ చదువుకున్న విద్యార్థులు 30 ఏళ్ల తర్వాత ఆదివారం అదే తరగతి గదిలో కలుసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సరదాగా గడిపారు. ఆట పాటలతో నృత్యాలు చేస్తూ సందడి చేశారు.అనంతరం అప్పటి ఎకనామిక్స్ లెక్చరర్ పరుచూరి వెంకట్రావు, కామర్స్ లెక్చరర్ హరి మధుసూదన్ రావు, ప్రస్తుత జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కత్తి రమేష్ లను ఘనంగా సన్మానించారు.సహపంక్తి భోజనాలు చేసి, అందరూ కలిసి దిగిన ఫోటోలను జ్ఞాపికలుగా తయారు చేయించి ఒకరినొకరు అందజేసుకున్నారు.



## కోయగూడెం ఓ సి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా పై సమీక్ష



**ఇల్లందు సూర్య (మెజర్ న్యూస్)–** ఇల్లందు ఏరియా కోయగూడెం ఓసి అధికారులతో ప్రాజెక్ట్ ఆఫీసర్ కార్యాలయం నందు బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా పై సమీక్షా సమావేశం ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా రోజువారీ బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత మరియు రవాణా వివరాలపై సంభందిత గని అధికారులతో చర్చించిస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి సంభందిత అధికారులకు తగు సలహాలు సూచనలు అందించారు. అనంతరం వారు బొగ్గు రవాణా లారీ యాజమాన్యంతో, బొగ్గు వినియోగదారుల యాజమాన్యంతో (నవ భరత్, ఐ.టి.సి) చర్చలు నిర్వహించి రవాణాను పెంచాలని తెలిపారు. తదుపరి సంస్థ కు సంభందించిన స్టేక్ హోల్డర్స్ అందరికి బొగ్గు ఉత్పత్తి, రవాణా పెంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎజియం(ఐఇ)గిరిధర్ రావు, డిజియం పర్సనల్ జివి మోహన్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు, మేనేజర్ సౌరబ్ సుమన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శివ శంకర్ ఇతర విభాగ అధిపతులు అధికారులు, లారీ యాజమాన్య, నవ భరత్, ఐ.టి.సి ప్రతినిధులు, పాల్గొన్నారు.

## కుట్రపూరిత రాజకీయాలు చేయటమే బీజేపీ ప్రభుత్వం నైజం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)** కుట్రపూరిత రాజకీయాలు చేయడమే బిజెపి ప్రభుత్వ నైజం అని, ఎదిరించిన నేతలపై సిబిఐ, ఈడిలను ఉసిగొల్పి దారికి తెచ్చుకోవాలనుకోవటం అవివేకం అని గుండాల మండల పిఎస్ఆర్, పివిఆర్ యువసేన కోఆర్డినేటర్ ఎస్కే ఖదీర్ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ కుట్రలో భాగమే పొంగులేటి శ్రీనన్న ఇండ్ల పై సోదాలు అని అన్నారు. ప్రజానాయకుడు, మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి ఇళ్ళు , కారాలయములపై 16 చోట్ల ఏకకాలంలో ఈడీ దాడులు చేయడం రాజకీయ కుట్రలో భాగమేనని ఇటువంటి హేయమైన చర్యలకు పాల్పడటం బీజేపీ కి కొత్తేమీ కాదని మాట వినని నాయకులపై అస్త్రాలు ప్రయోగిస్తూ దారికి తెచ్చుకోవడం కోసం సీబీఐ, ఈడి వ్యవస్థలను వాడుకోవటం సిగ్గుచేటని అన్నారు.ప్రజానాయకుడు పొంగులేటి శీనన్నను టార్గెట్ చేసి సాధించేదేమి ఉండదని ఇదంతా బిజెపి పార్టీ కుట్రలో భాగమేనని ఇటువంటి దుశ్చర్యలను సహించబోమని ఇటువంటి కుట్రపూరిత పరిణామాలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

## పీవీ రాజారావ్ కు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన సభ్యులు నాగా సీతారాములు



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్ )–** ఎల్ఐసి అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్ హోదాలో పదవీ విరమణ చేసిన పీవీ రాజారావ్ విశ్రాంత జీవితం సాఫీగా సాగాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. ఆదివారం స్థానిక కేసిఓ క్లబ్ లో ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌తో కలిసి పాల్గొన్న సీతారాములు మాట్లాడారు. పదిమందికి సహాయపడాలనే ఆలోచనతో ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న పీవీ రాజారావ్ దంపతులను శాలువాతో సన్మానించి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెబి శౌరి, ఏనుగుల అర్జున్ రావ్, డీసీసీ మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, మాజీ జెడ్పిటిసి గిడ్ల పరంజ్యోతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంద హనుమంత్, మద్దెల శివకుమార్, దయానంద్, శాంతరాం, ఆంతోటి పాల్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు, జయ్ ప్రకాష్, బొబ్బిల వెంకట్, గుగులోత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయండి



**కరకగూడెం, సూర్య ( మేజర్ న్యూస్ ) :** కరకగూడెం మండలంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సోమవారం ఉదయం 10 గంటలకు పర్యటించనున్నట్లు కరకగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ మండలంలోని నూతన సీసీ రోడ్ల ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాలు చేయనున్నట్లు, నూతన గ్రామ పంచాయతీ భవనం అదే విధంగా గ్రామపంచాయతీలో సమీక్ష సమావేశలు ఉంటాయని తెలియజేశారు.. మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, పత్రిక మిత్రులు అభిమానులు, సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఈ నెల 30 వరకు అంబేద్కర్ ఓపెన్ ఓపెన్ యూనివర్సిటీ యూజీ అడ్మిషన్

**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ ఓపెన్ యూనివర్సిటీ యూజీ అడ్మిషన్ డేట్ ఈ నెల 30 వరకు ఉన్నట్లు రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దేవనజ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ యూజీ అజ్ఞాన కేంద్రం 56 కోఆర్డినేటర్ డాక్టర్ వెంకట్ 2024, 2025 విద్యా సంవత్సరానికి యూజీ అడ్మిషన్ డేట్ సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. కావున విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరినారు కడుగులోపు ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ అడ్మిషన్ పొందవలసిందిగా వారు కోరారు.

## పుస్తక సమీక్ష పోటీల్లో సాత్విక్‌కు జాతీయ స్థాయి బహుమతి



**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)-** ఉరిమళ్ల ఫౌండేషన్ ఖమ్మం వారు జాతీయస్థాయిలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పుస్తక సమీక్ష పోటీలలో అశ్వారావుపేటకు చెందిన సిద్ధాంతపు సాత్విక్ సాయికుమారాచార్యులుకు ప్రత్యేక బహుమతి లభించింది. ఈ బహుమతిని ఖమ్మం మంచికంటి భవన్‌లో ఆదివారం ఫౌండేషన్ అధ్యక్షురాలు ఉరిమళ్ళ సునంద అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ సభలో సాత్విక్ అందుకున్నాడు. విద్యార్థులకు మొదటిసారిగా పుస్తక సమీక్షలు నిర్వహించినందుకు వీరికి తెలుగు బుక్ ఫ్ రికార్డ్సులో స్థానం లభించింది. ఈ కార్యక్రమంలో జాషువా సాహిత్యవేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాస్, సాహితీకిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, భోగోజు ఉపేందర్ అక్షరాలత్రోవ నిర్వాహకులు నామ పురుషోత్తం దాసరోజు శ్రీనివాస్, రాచమల్లు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక సూర్యస్కూల్ లో 10వ తరగతి చదువుతున్న సాత్విక్ బాల కథకునిగా రాణిస్తూ అనేక బహుమతులను అందుకున్నాడు. మొదటిసారిగా నిర్వహించిన పుస్తక సమీక్ష పోటీలలో కూడా బహుమతి లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ముస్లిం కమిటి అధ్యక్షులుగా వలీపాషా ఎన్నిక



**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)-** అశ్వారావుపేట మండల ముస్లిం కమిటి అధ్యక్షులుగా పట్టణానికి చెందిన షేక్ వలీపాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక జామియా మసీద్‌లో జరిగిన ముస్లిం కమిటి సమావేశంలో గౌరవ అధ్యక్షులు అబ్దుల్ రెహ్మాన్(బాబ) ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా షేక్ వలీపాషా ఎన్నిక కాగా కార్యదర్శిగా ఎండి నజీర్, వైస్ ప్రెసిడెంట్‌గా ఎస్‌కె సర్దార్, కోశాధికారిగా జానీపాషా, జాయింట్ సెక్రటరీగా ఎస్‌కె రెహమత్, ఎస్‌కె యాకూబ్‌లతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కాగా ముస్లిం కమిటీ మండల అధ్యక్షునిగా ఎన్నికైన వలీపాషా మాట్లాడుతూ తనకు అప్పగించిన ఈ బాధ్యతకు పూర్తి స్థాయిలో న్యాయం చేస్తానని అన్నారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆరు గ్యారంటీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం





**సిపిఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ)**

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** ఎన్నికల ముందు ఆరు గ్యారంటీ లు ఇందిరమ్మ ఇళ్లు, గ్యాస్, రైతు రుణ మాఫీ, ఉద్యోగాలు లాంటి పథకాలు హామీ ఇచ్చి ఇప్పుడు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు అవునూరి మధు అన్నారు. ఆదివారం కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల అమలుపై గుండాల మండలం లో జనరల్ బాడీ నిర్వహించడం జరిగింది. ఈ జనరల్ బాడీకి న్యూడెమోక్రసీ ఆళ్లపల్లి, గుండాల మండల కార్యదర్శిలు పూణెం రంగయ్య, అర్రెమ్ నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ జనరల్ బాడీలో ఆవునూరి మదు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి సంవత్సరం కావొస్తున్నా ఇప్పటి వరకు ఆరు గ్యారెంటీ లపై ఎలాంటి స్పష్టత లేదన్నారు. రైతు రుణమాఫీ విషయంలో ఎన్నికల ముందు ఎలాంటి ఆంక్షలు లేకుండా అందరివీ మాఫీ చేస్తానని ప్రగల్బాలు పలికి ఈనాడు అధికారంలోకి వచ్చినంక అనేక ఆంక్షలు షరతులు విధించడం సరైనది కాదన్నారు.ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇస్తానని గ్యాస్ పథకాన్ని సబ్సిడీ ద్వారా రూ 500 ఇస్తానని చెప్పి నేటి వరకు ఆ హామీలపై పూసే ఎత్తడం లేదని ఆయన విమర్శించారు. రైతు రుణమాఫీ గాక అనేక మంది రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని బ్యాంకర్లు ప్రభుత్వాలు కలిసి రైతులని మోసం చేస్తున్నారని వడ్డీలు కడితేనే మాఫీ అని బెదిరింపులతో వడ్డీలు కట్టించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని దాని నుండి అసంతృప్తితో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించుకుంటే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రేషన్ కార్డులు ఇవ్వకుండా అన్ని పథకాలకు రేషన్ కార్డు అడగడం దుర్మార్గమని అప్పుడు లేని రేషన్ కార్డు ఇప్పుడు ఎక్కడ నుంచి వచ్చిందో చెప్పాలని ఆయన అన్నారు. చదువుకున్న యువకులకు ఉద్యోగ నోటిఫికేషన్లు కూడా ఇవ్వకుండా నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తున్నారని ఇచ్చిన సింగరేణి ఉద్యోగాలను పరీక్షలు పెట్టి వాటిని ఆపారని ఇది ఎట్ల న్యాయమో చెప్పాలని వారు అన్నారు. ఈ ఆరు గ్యారెంటీ లపై ప్రజలు నిలదీస్తారని రోడ్లు ఎక్కుతారని గత ప్రభుత్వం లెక్కనే అరెస్టులు నిర్బంధాలను మొదలుపెట్టిందని ప్రజలను ప్రశ్నించకుండా హైడ్రా అనే డ్రామా పేరుతో హైదరాబాదులో పేదల ఇండ్లపై కూడా దాడులు చేస్తున్నారని వారన్నారు. నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో చెరువులు గుట్టలు రాళ్లు రప్పలకు పర్మిషన్లు ఇచ్చి నేడు ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో పేదల దగ్గర ఆక్రమించుకోవడం సరైనది కాదన్నారు. నిజంగా ఆక్రమించుకున్న వారి భూములను ఆక్రమించుకోవడంలో తప్పేం లేదు కానీ మల్లారెడ్డి లాంటి బడా వ్యాపారస్తులను వదిలిపెట్టి పేదవారు రిజిస్ట్రేషన్ చేసుకున్న ఇండ్లను కూల కొట్టడం దుర్మార్గమని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వారికి ఆర్థిక సహాయం స్థలం ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వర్ రావు, ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం( ఏఐటిఎఫ్ ) జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం,న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కొరం సీతారాములు,బట్టు ప్రసాద్,పర్శిక రవి, డివిజన్, మండల నాయకులు బత్తిని సత్యం, పెన్డకట్ల పెంటన్న, ఈసం కృష్ణ, యసారపు వెంకన్న ,గడ్డం లాలయ్య , జరుపుల కిషన్,ఇసం మంగన్న, పాయం ఎల్లన్న, కల్తీ మల్లన్న, మల్యాల మల్లేష్, మానాల ఉపేందర్, బానోతులాలు, తాటి రమేష్, కల్తీ ప్రమోద్, మోకాళ్ళ ప్రసాద్ , పునెం ప్రశాంత్, మోకాళ్ళ బుచ్చయ్యతదితరులు పాల్గొన్నారు.

## కుల వ్యవస్థ నిర్మూలనకై పోరాడుదాం





**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద బిక్షం**

**సనాతన పద్ధతులను వ్యతిరేకిద్దాం.**

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పిలుపు**

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సమాజ అభివృద్ధి క్రమంలో వృత్తులు ఆధారంగా ఏర్పడిన వర్ణం కాలక్రమంలో కులంగా గనిభవించిందని దీనిని దోపిడీ పాలకవర్గాలు పెంచి పోషించాయని ఇది ప్రజల్ని గౌరవప్రదంగా, సమానంగా బ్రతకనివ్వడం లేదని ఇట్టి కుళ్ళు కుల వ్యవస్థను రూపుమాపాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద బిక్షం పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడెం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద బోయిన సతీష్ అధ్యక్షతన జరిగిన కుల నిర్మూలనపై జరిగిన జనరల్ బాడీ, సహపంక్తి భోజనాల కార్యక్రమం లో పార్టీ జిల్లా కార్యదర్శి ముక్తాభిక్షం పాల్గొని మాట్లాడారు. దేశంలో ఫ్యూడల్ వ్యవస్థ అమలవుతున్న కాలంలో అవమానాలను ఎదుర్కొన్న జ్యోతిరావు పూలే సావిత్రిబాయి వంటి వారు 1873 సెప్టెంబర్ 24న సత్య సోదక్ సమాజం ఏర్పాటు చేసి కుల నిర్మూలనకు కృషి చేశారని ముఖ్యంగా దళిత కులాల విద్యాభివృద్ధి కోసం విజ్ఞాన అభివృద్ధి కోసం కృషి చేశారని అంటరానితనాన్ని వ్యతిరేకించారన్నారని కొనియాడారు. వీరి ఆదర్శవంతమైన కృషిని డాక్టర్ అంబేద్కర్ లో కూడా పని చేసిందని పేర్కొన్నారు. అయితే దేశానికి స్వతంత్రం తర్వాత 77 సంవత్సరాలు గడుస్తున్న దోపిడి పాలకుల తప్పుడు విధానాల వలన ముఖ్యంగా కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న హిందూత్వ విధానాలు సనాతన మనుధర్మ శాస్త్ర విధానాలు బలహీనపడుతున్న కుల వ్యవస్థకు దాని పాత పద్ధతులను పెంచి పోషిస్తున్నాయని, విమర్శించారు. దాని ఫలితంగానే కులం రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారని ఆరోపించారు. ఇట్టి తప్పుడు పద్ధతులను ప్రజలు వ్యతిరేకించాలని చైతన్యవంతులు కావాలని నేడు ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలకు కుల సమీకరణాలు పరిష్కరించ జలవని వర్గ పోరాటాలు ద్వారానే పరిష్కరించుకోగలమని అంతిమంగా కుల వ్యవస్థ నిల నిర్మూలించగలమని పేర్కొన్నారు దళితులు చదువుకొని తెల్లచొకాలేస్తే . ఉద్యోగాలు చేస్తే దొరలు భూస్వాములు.గ్రామ బహిష్కరణలు కుల బహిష్కరణలు కంప్యూటర్ యుగం కాలంలో కూడా చేయటం సిగ్గుచేటని ఆయన అన్నారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించాలని. సాఫంతి పర పంతి భోజనాలు ఏర్పాటు చేయాలని పరస్పరం వెళ్లి కుల సమస్యకు పరిష్కారం మార్గం చూపించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు మాచర్ల సత్యం. బానో త్,ధర్మ ఐఎఫ్ టియూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ మధుసూదన్ రెడ్డి షేక్ యాకుబ్ షావలి, వై గోపాలరావు గోనెల రమేష్ మల్సూర్ సుందర్, చంద్ర శేఖర్ చంద్రశేఖర్, నాగమ్మ శంకర్, నరసింహా, రోజా, కృష్ణ, మైబుబ్బి రాజేశ్వరి పద్మ భగవాన్ మల్లేష్. పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలి



జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు పూల రవీందర్



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు పూల రవీందర్ అన్నారు ఈ మేరకు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఆదివారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సమావేశాన్ని కరకపల్లి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిదిగా జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు పూల రవీందర్ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీల ఐక్యతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేసేందుకు సుప్రీంకోర్టును ఆశ్రయించి రాష్ట్ర ప్రభుత్వాలకు అనుమతులు లభించేలా చేసే పనిలో కుట్ర దాగి ఉందని,వారు మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ పెద్దలు ఓట్ల కోసం రాజకీయ స్వలాభం కోసం కొందరిని వెంటపెట్టుకొని విభజించి పాలించు అన్న చందంగా ఎస్సీ లోని వర్గాల ప్రజలను విభజించి చిన్నా భిన్నం చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో మాల కులస్తులు ఒకతాటిపై వచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణకు రాష్ట్రాలకు, ఇచ్చినఅనుమతులను ఉపసంహరించుకోవాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అనంతరం ఆళ్లపల్లి మండల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులుగా కరకపల్లి సుధాకర్, ఉపాధ్యక్షులుగా వేమూరి సత్యంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నిట్ట నవీన్ దిలీప్ గాడుదుల దాసు నులకతాటి శ్రీనివాస్ స్టాలిన్ బొబ్బిలి జీవన్ నిట్ట ప్రవీణ్ గాడుదుల రవీందర్ మలిపెద్ది కిషోర్ పరమ బబ్లు చంద్రబాబు యాకయ్య రాములు నిట్ట సంపత్, గ్రామ పెద్దలు పరమ స్వామిదాస్, ప్రసాద్, యాకోబు, కనకరత్నం నాగేశ్వరరావు, మహిళలు కరకపల్లి విజ్జమ్మ, మణెమ్మ, బాయమ్మ, సాయమ్మ, పుల్లమ్మ, సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

# రామలక్ష్మణులుకు నివాళులర్పించిన మాలమహానాడు నాయకులు



**కొత్తగూడెం టౌన్ , సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం క్లబ్ లో జరిగిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు స్వర్గీయ రామలక్ష్మణులు సంస్మరణ సంతాపసభ కార్యక్రమానికి మాలమహానాడు ఎస్ సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ ఎస్ . మధుసూదన్ రావు (చిన్ని ), కో –కన్వీనర్ కూరపాటి రవీందర్ హాజరై నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి మేతిని లక్ష్మి, పట్టణ మాలమహానాడు నాయకులు శనగ ప్రభాకర్, నక్కా నరసింహ రావు, శెట్టి కమలాకర్, గుర్రముచ్చు లాలయ్య, జి . సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థలో పిఆర్ టియూ ఉపాధ్యాయుల పాత్ర మరవలేనిది

## ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని విద్యానగర్ కాలనీ శ్రీ రామ ఫంక్షన్ హాల్ లో పిఆర్ టియూ –టి ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాలుగో జిల్లా కౌన్సిల్ సమావేశం పిఆర్ టియూ –టి ఎస్ జిల్లా అధ్యక్షులు డి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం జరిగినది. ఈ సమావేశంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సంఘం ప్రతిష్టతను విద్యావ్యవస్థలో పిఆర్ టియూ –టి ఎస్ సంఘ ఉపాధ్యాయుల పాత్ర గురించి వారు చేస్తున్నటువంటి సేవలను గురించి ప్రశంసించడం జరిగింది. అదేవిధంగా కొత్తగూడెం భద్రాద్రి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అయిన డి వెంకటేశ్వరరావు, బి రవి సంఘాన్ని నడుపుతున్న తీరుని అభినందించడం జరిగింది. రాబోవు కాలంలో కూడా పి ఆర్ టి యూ సంఘం తనకు ఇదే విధంగా సహాయ సహకారాలను అందిస్తుందని ఆశిస్తూ పిఆర్ టియూ –టి ఎస్ సంఘానికి అన్ని విధాల తన సంపూర్ణ సహాయ సహకారాలను అందిస్తానని హామీనివ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిఆర్ టియూ –టి ఎస్ సంఘం ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి రవి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్, రాష్ట్ర జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ ఫోర్మన్ ట్రైనీ(ఎలెక్ట్రికల్), టి ఎస్ గ్రేడ్-సి పోస్ట్ ల భర్తీ కొరకు వ్రాత పరీక్ష





**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ఫోర్మన్ ట్రైనీ(ఎలెక్ట్రికల్), టి%ఒ% ఎస్ గ్రేడ్–సి పోస్టులను అంతర్గత అభ్యర్ధులతో భర్తీ చేయుటకు ఆదివారముసింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. '25' ఖాళీలకు గాను అర్హులయిన '170' అభ్యర్ధులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '161' మంది అభ్యర్ధులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ ,పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జీఎం(పర్సనల్) వెల్ఫేర్,ఆర్సి పి.సామ్యూల్ సుధాకర్ , జీఎం (ఈ,ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు.ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ , సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు.

# నేపాల్‌లో విధ్వంసం సృష్టించిన భారీ వర్షాలు



**నేపాల్ :** నేపాల్ లో ఏడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో నేపాల్ అతలకు తులమవుతుంది, ఆదివారం ఉదయానికి మృతుల సంఖ్య 112 కు చేరింది. గత మూడు రోజు లుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరదలు పోటెత్తాయి. ఈ వరదలకు రాజధాని ఖాట్మండు తో సహా ఎనిమిది జిల్లాల్లో పెద్ద ఎత్తున మరణాలు సంభవించాయి. ఆదివారం ఉదయానికి నేపాల్ వరద మృతుల సంఖ్య 112కు చేరింది. మరో 68 మంది ఆచూకీ లేకుండా పోయారు. మృతుల్లో కావ్రే పాలన్‌చౌక్ ఏరియాకు చెందిన వారు 34 మంది, లలిత్‌పూర్‌కు చెందిన వారు 20 మంది, దాడింగ్‌కు చెందిన వారు 15 మంది, ఖాట్మండుకు చెందిన వారు కాగా. 12 మంది, మక్వాన్‌పూర్‌కు చెందిన వారు ఏడుగురు, సింధ్‌పాల్ చౌక్‌కు చెందిన వారు నలుగురు, దోలఖకు చెందిన వారు ముగ్గురు, పంచ్‌తర్, భక్తపూర్ జిల్లాలకు చెందిన వారు ఐదుగురు చొప్పున ఉన్నారు. ఆ నీరంతా సమీపంలోని గ్రామాల్లోకి పోటెత్తింది. దాంతో అనేక ప్రాంతాలు వరద గుప్పిట్లో చిక్కుకు పోయాయి. దాదాపు 1,244 ఇళ్లు పూర్తిగా నీట మునిగాయి. దేశవ్యాప్తంగా 44 జిల్లాల్లో వరదలు బీభత్సం సృష్టించినట్లు సదరు మీడియా పేర్కొంది. పలుచోట్ల కొండచరియలు విరిగిపడటం లాంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. రోడ్లు ధ్వంసమయ్యాయి.వరదల కారణంగా అధికారులు 39 జిల్లాల్లో రహదారులను పూర్తిగా మూసివేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు సహాయక చర్యలు చేపట్టినట్లు స్థానిక మీడియా తెలిపింది. దాదాపు 3 వేల మంది భద్రతా సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు పేర్కొంది. ఇప్పటివరకు వెయ్యి మంది వరకు బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి.

# పదవీ విరమణ పొందిన డిఈ రామిరెడ్డి ని సన్మానించిన మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** ఐటిడిఎ డిఈగా పనిచేసి నేడు పదవీ విరమణ పొందుతున్న డిఈ రామిరెడ్డి పదవీ విరమణ సన్మాన సభ కార్యక్రమం ఆదివారం భద్రాచలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి, మండల సీనియర్ నాయకులు పైడి వెంకటేశ్వరరావు సన్మాన సభ కార్యక్రమంలో పాల్గొని డి రామిరెడ్డి దంపతులను పూల మాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ మాజీ డి ఈ గోపాల్ రావు,ఈ ఈ తనేశ్వరరావు, జె ఈ సుబ్బరాజు, ప్రసాద్,డి ఈ హరీష్,చెవుపోగు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.